# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 10 జనవరి 2024 | 16 పేజీలు




## మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రభుత్వం మరో కీలక భాధ్యత



### ఆరు గ్యారెంటీ పథకాల అమలు సబ్ కమిటీ సభ్యునిగా నియామాకం

### శ్రీధర్‌బాబు అనుభవాన్ని ఉపయోగించుకుంటున్న ముఖ్యమంత్రి

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం నుండి ఐదవ సారి ఘన విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పడి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించి తనదైన శైలిలో దూసుకపోతుండగా శ్రీధర్‌బాబు గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు కీలక భాద్యతలను అప్పగిస్తున్నారు.

2లో...



2 లో..

# సింగరేణిలో ఆగని దందాలు

- పోలీసుల ఫిర్యాదు వరకు వెళ్లిన కాంట్రాక్టర్ల సిండికేట్
- చోద్యం చూస్తున్న విజిలెన్స్ శాఖ పట్టించుకోని అధికారులు
- రాజమార్గంలోనే జరుగుతున్న అవినీతి ఎవ్వరికీ పట్టని వైనం
- విచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన, సింగరేణి జీఎంలు మారిన, సివిల్ డిజీఎంలు మారిన కాంట్రాక్టర్ల సిండికేట్ విధానాలు మారకపోవడం గమనార్హం. అయితే సింగరేణి సంస్థలో ఎలాంటి అవినీతి విధానాలు జరగకుండా నిరోధించడానికి ప్రత్యేక నిఘా విభాగాన్ని కూడా సింగరేణి కాలరీస్ సంస్థ నియమించింది. ఇంతకు అలాంటి నిఘా విభాగం రామగుండం రీజియన్‌లో ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## బీజేపీ మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది

### బండిని బంపర్ మెజారిటీతో గెలిపించండి

### మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్



2లో...

**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ లాంటి పోరాట యోధుడిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఉందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14 శాతంపైగా ఓట్లు వచ్చాయని, ఒక సీటు నుండి 8 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. అదేమాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో 10కిపైగా ఎంపీ సీట్లను గెలిపించి బీజేపీ సత్తా చాటాలని కోరారు. సంకల్పముంటే సాధించడం పెద్ద కష్టమేమీ కాదనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు.

## ఓసిపి-2 ను సందర్శించిన డిప్యూటి డైరెక్టర్ జనరల్

2లో...



**రామగిరి-ప్రభాతవార్త:** ఓసిపి-2 ఉపరితల గనిని మంగళవారం డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) అజయ్ సింగ్ సందర్శించారు.

### రామగుండంలో ఇరిగేషన్ కార్యాలయాల్లో

## విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యంత వివాదస్పదంగా తయారైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్వహణపై రాష్ట్ర విజిలెన్స్ దాడులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీలో గల ఇరిగేషన్ కార్యాలయాలైన కాళేశ్వరం ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇఎన్‌సి), సూపరింటిండెంట్ ఇంజనీర్ (ఎస్ఇ), క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాల్లో ఈ తనిఖీలు జరిగినట్లుగా సమాచారం.



# బీజేపీ మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది





మొదటి పేజి తురువాయి..

ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆరెపల్లి మోహన్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, దూది శ్రీకాంత్ రెడ్డితోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రామదేవి, జిల్లా ఇంచార్జిలు మీసాల చంద్రయ్య, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ మాట్లాడుతూ.. కరీంనగర్‌కు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశమంతా చర్చించుకునేలా చేసిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించనంత మెజారిటీ గెలిపించి చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నానని అన్నారు. బీజేపీ చరిత్రలో ఇంతవరకు రాష్ట్రమంతా పాదయాత్ర చేసిన నాయకుడు బండి సంజయ్ తప్ప ఎవరూ లేరన్నారు. భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని వక్యనించారు. ఆర్థిక ప్రగతిలో ప్రపంచంలోనే భారతన 5వ స్థానానికి చేర్చారన్నారు. త్వరలోనే అగ్రభాగాన నిలిపి భారత్‌ను విశ్వగురుగా మార్చబోతున్నారని స్పష్టం చేశారు. ఈనెల 22న దేశమంతా రామమయం కాబోతోందన్నారు. దివ్యమైన భవ్యమైన రామమందిరాన్ని పున: ప్రతిష్ట చేసుకోబోతున్నామని, ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తల పార్టీ అని, నాకు ముఖ్యమంత్రిగా పనిచేసే అకవాశం బీజేపీ కల్పించినందునే లాడ్లీ బెహన్ యోజన, లాడ్లీ లక్ష్మీ వంటి బ్రుహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టే కలిగే అవకాశం కలిగిందన్నారు. ఆడపిల్లలను లక్ష్మీగా భావించి, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు చదివించే అవకాశం కలిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఇంటింటికి మరుగుదొడ్లు, జన్ ధన్ ఖాతాలు, పేదలకు ఇండ్లు నిర్మాణం వంటి కార్యక్రమాలు అందులో భాగమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందన్నారు. ఒక్కో పోలింగ్ బూత్ అధ్యక్షుడు తన పరిధిలోని బూత్ నుండి కనీసం 20 మందిని సభ్యులు చేర్పించాలన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటే గెలుపు సులభమన్నారు. మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్ సింగ్ ప్రభుత్వాన్ని ఓడించి బీజేపీని అధికారంలోకి తీసుకురాగలిగామని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తే భుజనా వేసుకుని పనిచేస్తారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా చేసుకుని అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ పెట్టి రాజకీయాలు చేసిన బీఆర్ఎస్ చివర అక్కడా, ఇక్కడా, ఎక్కడా కాకుండా పోయిందన్నారు. బండి సంజయ్ లాంటి పోరాట యోధుడిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిపించాల్సి న అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14 శాతంపైగా ఓట్లు వచ్చాయన్నారు. ఒక సీటు నుండి 8 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ సత్తా చాటండి దాదాపు 10 సీట్లు గెలిచే అవకాశముందన్నారు. సంకల్పముంటే సాధించడం పెద్ద కష్టమేమీ కాదనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి వెళ్లండన్నారు. పార్లమెంట్ ఎన్నికలోలన అత్యధిక ఓట్లతో బీజేపీ గెలిచే తొలి స్థానం కరీంనగర్ కావాలని కోరారు. అంతకుముందు బండి సంజయ్ మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌లో అత్యధికకాలం(18 ఏళ్లకుపైగా) సీఎంగా పనిచేసిన గొప్ప నాయకుడు కరీంనగర్ జిల్లాకు రావడం గర్వకారనమన్నార. శివరాజ్ ప్రవేశపెట్టిన గొప్ప పథకాలు లాడ్లీ లక్ష్మీ యోజన, ముఖ్యమంత్రి కన్యాదాన్ యోజన, ముఖ్యమంత్రి తీర్థ దర్శన్ యోజన వంటి గొప్ప పథకాలతో మధ్యప్రదేశ్ మహిళలంతా బీజేపీకే ఓటేశారని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 స్థానాలుంటే బీజేపీకి 163 స్థానాల్లో గెలిపించారన్నారు. ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్ ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. వారి స్ఫూర్తితో తెలంగాణలో 10కిపైగా ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. నిజానికి తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని అన్నారు. ఎందుకంటే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్లేస్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చేదని చెబుతున్నారని తెలిపారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఏ సర్వే రిపోర్టులు చూసినా బీజేపీ గెలిచే స్థానాల్లో కరంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. దాదాపు 40 శాతం ఓట్లు బీజేపీకి రాబోతున్నాయని, ఎందుకంటే మోడీ హవా నడుస్తోందన్నారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. బండి సంజయ్‌ను కరీంనగర్ నుండి గెలిపించి ఢిల్లీకి పంపడానికి శివరార్ఘు సింగ్ చౌహాన్ వచ్చారన్నారు. బీజేపీ చరిత్రలో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎన్నో పదవులు చేపట్టానన్నారు. కానీ పార్టీ చరిత్రలో పాదయాత్ర చేసి రికార్డు సృష్టించిన నేత బండి సంజయ్ అని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ప్రజల పక్షాన కొట్లాడి జైలుకు వెళ్లిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సంజయ్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# సింగరేణిలో ఆగని దందాలు

మొదటి పేజి తురువాయి..

రామగుండం ప్రాంతంలో తాజాగా ఇటీవల ఒక టెండర్ విషయంలో సిండికేట్ ఆదేవాలు కాదని ఒక కాంట్రాక్టర్ టెండర్ వేశాడు. దానికి ఆగ్రహించిన తోటి సివిల్ కాంట్రాక్టర్లందరూ ఆ టెండర్ వేసిన కాంట్రాక్టర్ ఇంటి మీదికి వెళ్లి అతనిని దుర్భాషలాడి ఇష్టం వచ్చిన విధంగా దూషించి, అతనిని తీవ్ర పదజాలంతో దూషించారు. ఈ సంఘటనపై స్పందించిన బాధిత కాంట్రాక్టర్ పోలీసులను ఆశ్రయించారు. తన ఇంటిపైకి వచ్చిన కాంట్రాక్టర్లపై ఫిర్యాదు కూడా చేశాడు. ఈ విషయంపై సిండికేట్ కాంట్రాక్టర్లు కూడా ఒక ఫిర్యాదు పోలీసు స్టేషన్‌లో కౌంటర్ ఫిర్యాదు కూడా చేశారు. సిండికేట్ చెప్పినట్లు వినాలని, కాంట్రాక్టర్లు ఆగ్రహం ఇలా జరిగింది. సాధారణంగా కాంట్రాక్టర్లు సిండికేట్ కావడం కాంట్రాక్టర్ల స్వప్రయోజనం కోసమని అందరికీ తెలిసిన బహిరంగ విషయం. టెండర్లు వేయాలనే వారికి ఎలాంటి పోటీ లేకుండా కంపెనీ నిర్దిష్టమైన ఆంక్షలను కూడా దిక్కరిస్తూ సిండికేట్ నిర్వహకులు వ్యవహరిస్తారు. ఈ సిండికేట్ రూపొందించిన పనులకు కంపెనీ అధికారులు సైతం సహకరిస్తారు. అధికారుల సహకారంతోనే ఇలాంటి సిండికేట్ వ్యవహారాలు కొనసాగుతున్నాయనేది బహిరంగ రహస్యం. ఇలాంటి లోపాయికారి విధానాలతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తారు సంబంధిత అధికారులు. ఇలా చేయడం వలన ఎవరి పర్సంటేజీలు ఎవరి వాటా ఎంత అనేది కూడా సిండికేట్ నిర్వహకులు నిర్ణయిస్తారు. సదరు వ్యవహారాలన్ని కూడా కంపెనీలను మోసం చేసి అధికంగా డబ్బులు సాధించుకునే సాధనాలుగా పరిగణిస్తారు. ఇక ఇలాంటి వ్యవహారాలను విజిలెన్స్ బృందాలు పసిగట్టి కంపెనీలకు ఆర్థిక నష్టంతోపాటు నాసిరకం క్వాలిటీలతో నిర్మాణాలు జరగకుండా నిఘా విభాగాలు నిరోధించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో విజిలెన్స్ శాఖ ఏర్పాటు చేశారు. కొంత మంది అధికారులు ఇలాంటి లోపాయికారి విధానాల కారణాల వల్ల కంపెనీలకు అవినీతి, అక్రమదారులుగా పేరు ఆపాదించుకునే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలోనే రామగుండం ప్రాంతంలో దాదాపు 130 మంది సివిల్ కాంట్రాక్టర్లు సిండికేట్ అయి గత కొంత కాలంగా కొనసాగుతున్న సిండికేట్ ఆదేశాలు దిక్కరించి ఒక పనికి టెండర్ వేయడం వలన ఈ వివాధానికి ప్రధాన కారణమైంది. సిండికేట్ వలన తనకు న్యాయం జరగడం లేదని నరేందర్ అనే కాంట్రాక్టర్ టెండర్ వేశారు. దీంతో ఆగ్రహించిన కాంట్రాక్టర్లు సదరు కాంట్రాక్టర్ ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా ఆ కాంట్రాక్టర్ ఇంటిపైకి సుమారు 40 మంది కాంట్రాక్టర్లు వెళ్లి దాడికి పాల్పడ్డారని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఈ వివాదం ఇప్పటి వరకు ఎటూ తేలకపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా, కాంట్రాక్టర్ ఇంటిపైకి వచ్చిన సిండికేట్ కాంట్రాక్టర్ల చర్యలను ఖండిస్తూ ఆ కాలనీకి చెందిన కొందరు మహిళలు కాంట్రాక్టర్‌కు మద్ధతుగా ఉంటామని ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఏనాడూ జరగలేదని పలువురు కాంట్రాక్టర్లు, పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఇదంతా సింగరేణి సంస్థకు చెందిన అధికారులు సక్రమంగా లేని కారణంగా బహిరంగంగా ఇక్కడ సిండికేట్ విధానం జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి ఉన్నత అధికారులు కలుగజేసుకొని సిండికేట్ లాంటి బహిరంగ వ్యాపకాలు అరికట్టాలని మరికొందరు భావిస్తున్నారు.



## మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రభుత్వం మరో కీలక భాధ్యత

మొదటి పేజి తురువాయి..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ప్రదాన భూమిక పోషించిన ఆరుగ్యారెంటీ పథకాలను ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేసేవిధానాన్ని అధ్యాయనం చేయటానికి ప్రభుత్వం వేసిన మంత్రి వర్గ ఉపసంఘంలో శ్రీధర్‌బాబును సభ్యునిగా చేర్చి గ్యారెంటీలను అమలు చేసే భాద్యతలను ప్రభుత్వం అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న శ్రీధర్‌బాబు ఆలోచనలో నుండి పుట్టినవే ఈ ఆరు గ్యారెంటీ పథకాలు వీటిని కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు వివరించచి వాటిని అంగీకరింప చేసిన అనంతరం ఎన్నికల మ్యానిఫెస్టోలో వాటిని పొందుపర్చారు. శ్రీధర్‌బాబు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఏఐసిసి ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియమించింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేసే కీలక భాధ్యతలను అప్పగిస్తూ మంత్రి వర్గ ఉపసంఘంలో ముఖ్యమంత్రి నియమించారు. మంత్రి వర్గ ఉపసంఘం చైర్మన్‌గా ఉపముఖ్యమంర్రతి భట్టి విక్రమార్క ఉండగా శ్రీధర్‌బాబుతో పాటు మరో మ ంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఆరుగ్యారెంటీ పథకాల అమలు కు సంబంధించిన విధివిధానాలను ఈ సభ్‌కమిటీ నిర్ణయిస్తుంది. ప్రభుత్వం చెప్పిన విధంగా వంద రోజుల్లో ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేసేవిధంగా ఈ కమిటి ప్రణాళికలను తయారు చేస్తుంది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 1.05కోట్లు ధరఖాస్తులు వచ్చాయని ఇతర సమస్యలకు సంబంధించినవి 20లక్షలు వరకు ధరఖాస్తులు వచ్చాయని వీటన్నింటిని జనవరి 30 వరకు డాటా ఎంట్రి చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేసే బాద్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీదర్‌బాబు పై ఉంచటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి అంశంలో శ్రీధర్‌బాబు రాజకీయ పరిజ్ఞానాన్ని, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేసిన అనుభవాన్ని ప్రభుత్వ పథకాల అమలులో ఉపయోగించు కుంటున్నారు. ఇదిలా ఉండగా తమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వం ముందుంచుటంతో మంథని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రామగుండంలో ఇరిగేషన్ కార్యాలయాల్లో


# విజిలెన్స్ అధికారుల తనిఖీలు

మొదటి పేజి తురువాయి..

రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి చెందిన అడిషనల్ ఎస్పీ బాలకోటయ ్య, డీఎస్పీ కమలాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో విజిలెన్స్ తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. మధ్యాహ్నం మొదలైన ఈ తనిఖీలు అర్ధరాత్రి వరకు కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ కార్యాలయాల్లో ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన మేడిగడ్డ, అన్నారం నిర్మాణ పనులకు సంబంధించిన రికార్డులు ఉన్నాయని అనుమానంతో ఈ కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వాలుమారాక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కాళేశ్వరం నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పనుల్లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలలో ఇటీవల జరిగిన ప్రాజెక్ట్ పిల్లర్ కుంగిపోవడం, అన్నారం ప్రాజెక్ట్ నీటి బుడగలు రావడం, కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు ఈ ఉధంతాలు మరింత అవకాశం కల్పించాయి. ఈ దరిమిలా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్‌లు ఇటీవల తాజాగా ఎయిర్‌లైన్ ద్వారా పరిశీలించి, కార్యాలయం పూర్తి నివేదికను తెప్పించుకున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే రాష్ట్ర విజిలెన్స్ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్టీపీసీ ప్రాంతంలో ఉన్న ఈ కార్యాలయాలపై మంగళవారం నాడు రాష్ట్ర విజిలెన్స్ అధికారులు మూడు జట్లుగా విడిపోయి ఫైల్స్, రికార్డులు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లను పరిశీలించి, అవసరమైన వాటిని స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యారెజీల నిర్మాణంపై ఇంత కాలం వచ్చిన అభియోగాలకు నేడు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌లో తనిఖీలు, సోదాలు నిర్వహించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఈ రికార్డుల తనిఖీ అర్ధరాత్రి వరకు కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు.

## ఓసిపి-2 ను సందర్శించిన డిప్యూటి డైరెక్టర్ జనరల్

మొదటి పేజి తురువాయి..




అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఓసిపి-2 ఉపరితల గనికి సంబంధించిన ఉత్పత్తి మరియు రవాణా వివరాలను, భవిష్యత్తు ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ విభాగంలో భద్రతా పరంగా తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గనిలో వారు ఉద్యోగం చేసినప్పటి అనుభవాలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, ఇంచార్జి జీఎం రాధాకృష్ణ, ఏజీఎంలు ఎలిషా, సీతారామం, ప్రాజెక్ట్ అధికారి రాజేందర్, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటరమణ, రామారావు, నాగరాజు లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ శివారులో ఆయిల్ ట్యాంకర్ బోల్తా...చెలరేగిన మంటలు

### సురక్షితంగా బయటపడిన డ్రైవర్.... పేలిన ట్రాన్స్ ఫార్మర్
### మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది
### సంఘటన స్థలానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు, పోలీసులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణ శివారు వెంకట్రావుపేటలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో జగిత్యాల-నిజామాబాద్ హైవేపై మంగళవారం తెల్లవారుజామున ఓ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. ట్యాంకర్ బోల్తాపడడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వాహన డ్రైవర్ అప్రమత్తమై సురక్షితంగా బయటకు రాగా ఒక్కసారిగా మంటలు చెలరేగిపోయాయి. సమాచారం అందుకున్న ప్రజాప్రతినిధులు సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో...సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై చిరంజీవి, నవీన్‌కుమార్‌లు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కాగా మంటలు పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు వ్యాపించడంతో ట్రాన్స్ ఫార్మర్ భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో పక్కనే దుకాణం వద్ద ఉన్న స్క్రాప్‌కు మంటలు వ్యాపించాయి. మంటలు ఎక్కువ కావడంతో సమీపంలోని గురుకుల పాఠశాల, పెట్రోల్ బంక్ ఉండడంతో ఎంతప్రమాదం సంభవిస్తుందో అని ప్రజలు భయందోళనలకు గురయ్యారు. కాగా సుమారు 8గంటల పాటుశ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను ఆదుపులోకి తేచ్చారు. ఇట్టి రహదారి జగిత్యాల-నిజామాబాద్ జిల్లాలకు ప్రధాన రహదారి అవడంతో రెండు కిలోమీటర్ల దూరం వరకు సుమారు 3గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. ఉదయం వేళలలో ఈ ప్రమాదం జరగడంతో పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, ఆయా పనులకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఇట్టి సంఘటన



స్థలంను డిఎస్పి రవీంధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పరిశీలించారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...**

వెంకట్రావుపేట శివారులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం తెల్లవారు జామున డిజిల్ ట్యాంకర్ బోల్తాపడి మంటలు వ్యాపించిన విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సంఘన స్థలానికి చేరుకుని పరిశీలించారు. వెంటనే ఫైర్ సిబ్బంది, ఎమర్జెన్సీ అధికారులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలో నిర్వహించే సమ్మక్క సారలమ్మల జాతరకు ప్రణాళికబద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, రామగుండం మున్సిపాలిటీ, రెవెన్యూ, సమ్మక్క, సారలమ్మ బోర్డ్ మెంబర్లతో సమావేవం అయ్యారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మూడు ప్రాంతాలలో జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఎసిపి తులా శ్రీనివాస రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్ నాగభూషణం, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులున్నారు.



# ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ఫోన్ చేసి మోసం చేసేందుకు అవకాశాలు

### - సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి - పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించిన నేపథ్యంలో దీన్ని అదునుగా భావించిన సైబర్ మోసగాళ్లు సంబంధిత దరఖాస్తు దారులకు ఫోన్ చేసి మోసానికి పాల్పడే అవకాశాలు ఉన్నాయని పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు ఏ రూపంలోనే ఆరు గ్యారెంటీ పథకాలపై ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని, మోసం చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా ఫోన్ చేసిన సమాచారాన్ని అడిగితే ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని, ముఖ్యంగా ఎవరైనా ఫోన్ చేసి తాము ప్రభుత్వ అధికారులమంటూ, ఆరు గ్యారెంటీల దరఖాస్తులకు సంబంధించి ఫోన్ చేస్తున్నామంటూ అడిగి ఓటిపిలు చెప్పాలని అడిగితే అలాంటి వాటికి స్పందించకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్లు ఓటిపిలు అడిగిన సమయంలో ఓటిపిలను చెబితే ఖచ్చితంగా మోసపోతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు సైబర్



మోసాల విషయంపై అవగాహన పెంపొందించుకొని, మోసానికి గురి కాకుండా ఉండాలని ఆయన సూచించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

నగరంలో 2024 గొప్ప నూతన సంవత్సర క్యాలెండర్‌లను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అందరూ కలిసిమెలిసిగా ఉండి ఒకే మాట మీద నిలబడి గౌడ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు గుడుద శ్రీనివాస్ గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వద్దబోయిన నరసరావు గౌడ్, గౌడ సంఘ పెద్దలు బోడపట్ల వెంకన్న గౌడ్, గోపా ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, గద్దం రాజశేఖర్ గౌడ్, మధు గౌడ్, జనార్ధన్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటాద్రి గౌడ్, గోపా కన్వీనర్ మార్గము లింగయ్య గౌడ్, అడ్వకేట్ విహెచ్పి నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# సిద్దిపేట జిల్లాలో కారు ప్రమాదం

### ఒకరు మృతి అస్లాం అనే యువకుడు మృతి

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**





సిద్దిపేట జిల్లాలో కారు అదుపు తప్పి డీవైడర్‌కు ఢీకొని రోడ్డు పక్కన కాలువలో పడిపోయింది.ప్రమాద సమయంలో కారులో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉండగా ఒకరు సంఘటన స్థలంలోనే అస్లం అనే యువకుడు 22 మృతి చెందగా మిగితా యాకూబ్ సోహెల్ ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉంది.చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తీసుకెళ్లారు.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వస్తుండగా కారు డివైడర్‌ను డీకొని కాలువలో పడిపోయిందని స్థానికులు తెలిపారు.కారులో ఉన్న ముగ్గురిలో, ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఒకరు మృతి చెందారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించి, కాలువలో నుంచి బయటకు తీసే పనిలో పోలీసులు ఉన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని గుర్తించి తిరిగి బాధితునికి అప్పగించిన

### రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్



**రామగిరి-ప్రభాతవార్త**

రామగుండం పోలీస్ కమిషనరేట్,రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల కల్వచర్ల గ్రామానికి చెందిన వైట్ల సాయి యొక్క ఫోన్ దాదాపు నెలరోజుల క్రితం ఎక్కడో పడిపోవడంతో రామగిరి పోలీసువారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి మంగళవారం రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ బాధితునికి ఫోన్‌ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోగలరని చూచించారు.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి,అంతేగాని అటువంటి వస్తువులు తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆపరేటర్‌ల పనితీరును పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్స్ డేటా ఎలా ఎంటర్ చేస్తున్నారనేది రాండంగా కొంతమంది ఆపరేటర్ల దగ్గరికి వెళ్లి కమిషనర్ స్వయంగా పరిశీలించడం జరిగింది. డాటా నమోదు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని, డాటా ఎంట్రీ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నా అడిగి తెలుసుకొని ఎంట్రీ చేయాలని అన్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లందరూ ఒక ఫామ్‌ని ఒకసారే ఎంటర్ చేయాలని, ఆ ఫామ్ నెంబర్ దానిపైన రాసి ఉంచాలని చెప్పడం జరిగింది. అంతే ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి ఎన్ని ఫామ్స్ ఇస్తున్నారు, అన్ని ఫార్మ్ఘ వాళ్ళ లాగిన్‌లో ఎంట్రీ ఆయా లేదా ఎక్కువ ఎంటర్ అయ్యాయా తక్కువ ఎంటర్ అయ్యే అనేది సంబంధిత అధికారులను పరిశీలించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ డేటా ఎంట్రీ నమోదు కార్యక్రమంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఖచ్చితంగా ఫామ్‌లో నింపినటువంటి ఇన్ఫర్మేషన్ ఎంటర్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది.

## అయోధ్య శ్రీరామ అక్షింతల శోభయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామ జన్మ భూమి అయోధ్య శ్రీరామ అక్షింతల శోభయాత్ర గోదావరిఖనిలో మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. గోదావరిఖనిలోని హనుమాన్ నగర్, వినోభా నగర్, కెసిఆర్ కాలనీలలో శ్రీ సీతారాముల అక్షంతలను గడపగడపకు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ఈ శోభయాత్రను నిర్వహించారు. వినోభా నగర్‌లో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి, హనుమాన్ నగర్ ప్రధాన చౌరస్తా మీదుగా కృష్ణ మందిరం వరకు శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు, విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్ష కన్వీనర్ మద్దెల శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సమయంలో శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే విజయ మహా మంత్రాన్ని పఠించి, దీపావళి పండుగ జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ ముష్క సంపత్ యాదవ్, నేరెడుగొమ్మ వెంకటస్వామి, అడిగొప్పుల రాజు, కొండపర్తి లింగన్న, మద్దెల శ్రీనివాస్, పున్నం శశి కుమార్, బొమ్మక రాజేష్, యశ్వంత్, చంద రమేష్, గొటిక శ్రీనివాస్, చక్రపాణి, ఆసల రాజు తదితరులున్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



### పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు
### 1.750 కేజీల గంజాయి స్వాధీనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే గర్రెపల్లి గ్రామం వద్దకు గంజాయి అక్రమ రవాణా చేయడానికి ఓ వ్యక్తి వస్తాడనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది అనుమానస్పదంగా ఒక వ్యక్తి కనపడగా, అతన్ని తనిఖీ చేయగా, 1.750 కేజీల డ్రై గంజాయి లభించింది. దీని విలువ సుమారు 35వేల రూపాయలు ఉంటుంది. అనంతరం అతన్ని విచారించగా, అతని పేరు నలిమేల వినోద్ అని తెలిపి చెడు అలవాట్లక, గంజాయికి బానిసై గంజాయి తను తాడం కోసం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో ఒడిస్సాలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతంలో అమాయకపు స్టూడెంట్స్, యువతకు ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగింది. నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయిని స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ కోసం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని అన్నారు.

## కోడె మొక్కుల ఆదాయాన్ని వాటి సంరక్షణకే ఉపయోగించాలి

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కల ద్వారా వచ్చే ఆదాయాన్ని వాటి సంరక్షణకే ఉపయోగించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. మంగళవారం ఆలయ అధికారులకు విహెచ్‌పి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గోరక్ష అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ కోడెల ద్వారా ఏటా 20లక్షల ఆదాయం వస్తున్న వాటి సంరక్షణ కోసం కోటి రూపాయలు కూడా ఖర్చు పెట్టడం లేదని అన్నారు. గోశాలలో కోడల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని అన్నారు. పౌష్టికాహారం సరిగా ఇవ్వకపోవడంతో బక్క చిక్కి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో తరుచూ గోవులు మృత్యువాత పడుతున్నా వాటి బాగోగుల కోసం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గోవులకు పచ్చగడ్డిని అందిస్తూ వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, రాములు గౌడ్, రాకేష్ తదితరులున్నారు.





## ఒడిశా వలస కూలీల పిల్లల గుర్తింపు

### ఇటుక బట్టీ కేంద్రాల్లో 13 మంది

క్రైమ్ ఖమ్మం, జనవరి 09:

ఒడిశా రాష్ట్రం నుంచి వలస కూలీలుగా వచ్చిన తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఇటుక బట్టీల తయారీ కేంద్రాలవద్ద 13 మందిని గుర్తించి బడి ఈడు పిల్లలను సమీపంలోని అంగన్‌వాడీ ప్రాథమిక పాఠశాలలకు తరలించి నమోదు చేయించారు. కోటీనారాయణపురం ఇటుక బట్టీల ప్రాంతాన్ని ఆపరేషన్ స్మైల్ 10 బృందం, పోలీస్ శాఖ స్వంచ్ఛంద సంస్థ సహకారంతో ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు బట్టీల్లో ఉపాధికోసం వెళ్తున్న క్రమంలో పిల్లలు బడి ఎలావుంటదో తెలియని వారికి విద్యా హక్కు చట్టం క్రింద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ బృందం సభ్యులు బాలల్ని వారి తల్లిదండ్రులని వెంటపెట్టుకొని అధ్యపకులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించిన అనంతరం ప్రభుత్వ ఉచిత పథకాలు వీరికి కూడా అందిస్తామని ఒప్పుకోవడం జరిగిందని టీమ్ ఇన్‌చార్జ్ యస్సై యండి యాకూబ్ తెలిపారు. ఈ నెలాఖరు వరకు ప్రతాష్టాత్మకంగా వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ పై ఏదైనా సమాచారం ఉన్న ఎడల డయల్ 100, లేదా 1098 లేని ఎడల 18001027222 నంబరుకు ఫోన్ చేసి తెలపాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఎహచ్‌టియు నరసింహారావు చైల్డ్ లైన్ ఎస్‌వో గురుమూర్తి పోలీస్ సిబ్బంది రమాదేవి, శ్రీనివాసరావు, సతీష్, చిన్నా, సభ్యులు రాజు, స్రవంతి పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య ఆహ్వాన పత్రాలు పంపిణీ

ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 09:





అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం టియన్‌జీవోస్ ఎంప్లాయిస్ కాలనీలో మహిళా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలు, అక్షింతలు, కుంకుమ అందచేశారు. ఈ నెల 22వ తేదీన జరగనున్న ప్రతిష్ట సందర్భంగా తుదిమెరుగులు దిద్దుకుంటున్న తరుణంలో మహిళలు బృందాలుగా ఇంటింటా సందర్శించి అయోధ్యనుంచి వచ్చినటువంటి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాముడు అయోధ్యలోనే కాకుండా ప్రతి ఇంటిలో ఉంటాడని వివరించారు. ఇంటింటా రామనామం , ప్రతి ఇంటిపై రామనామం రాయడం జరుగుతుందని ఈ పవిత్ర కార్యమ్రాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. అయోధ్య నగరంకు రాలేని వారు ఈ నెల 22వ తేదీన వారి ఇంట్లో పూజలు చేసి అక్షింతలు తలమీద వేసుకొని కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోలా నిర్మల, రాధ, కవిత, నీలిమ, జ్ఞానాదేవి, మల్లేశ్వరి, చిట్టెమ్మ, రజనీ, సుశీల, అనిత కాలనీ మహిళలు పాల్గొన్నారు.




## రాంనగర్ లో అయోధ్య అక్షింతలు వితరణ



రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి రాంనగర్ లో సోమవారం రాత్రి గ్రామస్తులు అయోధ్య అక్షింత లతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ఇంటింటికి అక్షింతలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ, వార్డు సభ్యులు చిట్టవేన స్వప్న, కుంట సదాలక్ష్మి, గెల్లు చామంతి, బొంగురాల రవి, వేగోళపు మల్లయ్య, అయోద్య ట్రస్ట్ మండల ఇంచార్జ్ గోవర్ధనగిరి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## వికాసిక్ భారత్ సంకల్ప యాత్రతో ప్రజల ముందుకు మోడి సర్కార్

### అందుబాటులో సంక్షేమ పథకాలు
### జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్



రామగిరి-ప్రభాతవార్త

దేశంలో బీజేపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామ గ్రామాన ప్రధానమంత్రి నరేంద్ర మోడి హవా కొనసాగుతుందని బీజేపి జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. మంగళవారం సెంటినరి కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపి పది సంవత్సరాల ప్రభుత్వంలో ప్రపంచ దేశాల నడుమ భారతదేశం ఠీవీగా నిలపబడిందని, దేశ రక్షణ సంక్షేమం, ప్రజల ఆరోగ్య స్థితిగతులను మోడీజి ప్రభుత్వం మెరుగుపరిచిందని అన్నారు. బీజేపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికాసిక్ భారత సంకల్పయాత్రతో దేశంలో బీజేపి ప్రభుత్వం తెచ్చిన 320 సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు ఎప్పటికప్పుడే సంక్షేమ పథకాలను అందజేసే విధంగా దేశవ్యాప్తంగా 2500 వాహనాలను గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని, కానీ కొందరు బుద్ధిహీనులు వికాసిక్ భారత్ సంకల్ప యాత్రను బీజేపి ప్రభుత్వ ప్రచార కార్యక్రమంగా పేర్కొంటూ వారి బుద్ధిహీనతను వెలగక్కుతున్నారని ఎద్దేవ చేశారు. రానున్న లోకసభ ఎన్నికల్లో దేశంలో మరోసారి బీజేపి ప్రభుత్వం ఏర్పడుతుందని, మోడీ భారతదేశం అత్యున్నత శిఖరాలను అధిగమిస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక బీజేపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ బీజేపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగంపై సుప్రీం కోర్టు తీర్పు ప్రశంసనీయం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సీపీఐ(ఎంఎల్) ప్రజాప్రంధా, పీసీసీ సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్ పార్టీల తరపున సుప్రీం కోర్టు ఇచ్చిన ప్రశంసనీయమైన తీర్పును హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని సోమ రంగారావు(పోటు రంగారావు) అన్నారు. కేంద్ర ప్రభుత్వ హోం శాఖ మద్దతుతో గుజరాత్ ప్రభుత్వం పదకొండు మంది రేపిస్టులకు, హంతకులకు మంజూరు చేసిన అకాల, చట్టవిరుద్ధమైన విడుదలను సుప్రీం కోర్టు కొట్టివేసిందని, బిల్కిస్ బానో కేసులో ఈ రేపిస్టులకు మహారాష్ట్ర హై కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసు పూర్వాపరాలను గమనిస్తే సంఘపరివార్ మనువాద దృక్పథం, ముఖ్యంగా వారి నారీశక్తి నినాదాల డొల్లతనాన్ని బహిర్గతం చేస్తాయన్నారు. బిల్కిస్ బానో, ఆమె శ్రేయోభిలాషులు జరిపిన రెండు దశాబ్దాల అలుపెరగని వీరోచిత పోరాట విజయం ఇదని, దేశ మహిళల సమిష్టి పోరాట విజయం అని, అదే సమయంలో ఇది ఫాసిస్టు హిందూత్వ శక్తులకు గట్టిదెబ్బ అని, ఆదర్శప్రాయమైన బిల్కిస్ బానోకు, ఇటువంటి వీరోచిత పోరాటాలకు మద్దతుగా మన దేశంలోని అభ్యుదయ, లౌకిక శక్తులు తమ గళాన్ని విప్పాలని మూడు పార్టీలు పిలుపునిచ్చాయని అన్నారు.

# స్వచ్ఛమైన తాగునీటితో ఆరోగ్యం

## మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

### శివవీధి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో శుద్ధ జల కేంద్రం ప్రారంభం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

స్వచ్ఛమైన త్రాగునీటితో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని శివవీధి ఆర్య వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం ఆర్యవైశ్య సేవా సంఘం నాయకులతో కలిసి జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.శివవీధిలో ప్రజలకు మంచి త్రాగునీటిని అందించేందుకు ఆర్యవైశ్య సేవా సంఘం నాయకులు మంచి సంకల్పంతో ఏర్పాటు చేయడం శుభపరిణామమని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వుటూరి శ్రీనాథ్,కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్,బొద్ల జగదీశ్వర్,సంఘం అధ్యక్షులు వుటూరి మహేష్,గౌరవ సలహాదారు బాశెట్టి జ్ఞాన ప్రకాష్,ప్రధాన కార్యదర్శి సామ సునీల్‌కుమార్,ట్రెజరరీ ఎన్నాకుల శ్రీనివాస్,మహిళలు పాల్గొన్నారు.



# మానస ఎక్సెలెన్స్‌లో ఆరోగ్యమే మహాభాగ్యంలో "సాత్విక్ ఆహార్"



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లాలో గల మానస స్కూల్ ఆహార్ అనే కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా యోగ ఆరోగ్య సూచనలు, ప్రకృతిలో లభించే దాదాపు 55 రకాల ఔషధ మొక్కల గురించి, 22 రకాల సుగంధ ద్రవ్యాలు వాటి విలువలు, ఉపయోగాల గురించి భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో పండించే పంటల గురించి ఇండియా మ్యాప్ ద్వారా, గ్రీన్ గార్డెన్ ద్వారా వివిధ రకాల సహజ కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యపరమైన లాభాలు, 21 రకాల వివిధ కాఫీ, టీ, మసాల చాయ్ జీలకర్ర టీ, లెమన్‌టీ, కొబ్బరి పాలు బెల్లం పాలు, వంటి చక్కటి పనియాల గురించి, ఆరోగ్యమే మహాభాగ్యంలో భాగంగా 21 రకాల ఆహార పదార్థాలు ఫ్రూట్స్ ప్యాలెస్, ఉసిరి, అల్బుక్క, స్ట్రాబెరీ వంటి పదార్థాలు తినడం వలన కలిగే ఆరోగ్యపరమైన లాభాల గురించి, ప్రోటీన్ హౌస్‌లో 42 రకాల ప్రోటీన్ లభించే పదార్థాలు గురించి కొర్రలు, మక్కగటుక, జొన్న అంబలి, రాగి ఇడ్లీ, చపాతి వంటివి వాటి విలువలను, 42 రకాల మొలకెత్తిన విత్తనాలు తినడం వలన లాభాలను, రాజ్మా గ్రీన్ పీస్, రాగులు, గోధుములు వంటి వాటి గురించి అందులో భాగంగా 30 రకాల పిండి వంటలు, పల్లిముద్దలు, జొన్నగట్టుక, కుండ చికెన్, కుడుములు, వంటి ఆహార పదార్థాలను తినడం వల్ల ఆరోగ్యానికి అంది పోషక విలువల గురించి, ఎక్కువ రోజుల నిల్వచేసే 23 రకాల పదార్థాలను ఎంతో చక్కగా వచ్చిన పోషక తల్లిదండ్రులకు అతిథులకు విద్యార్థులు వివరించడం జరిగింది.పోషకులు అదిక సంఖ్యలో విచ్చేసి ఇట్టి సాత్విక్ ఆహార్ గురించి విద్యార్థులను అడిగి తెలుసోని సంతోషాన్ని వ్యక్తం చేశారు.సాత్విక్ ఆహార్ అనే కార్యక్రమానికి సహకరించిన పోశకులకు ఉపాధ్యాయులకు పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరి చరణ్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.

# వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

**వెల్గటూర్, ప్రభాతవార్త :**

వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన మెజార్టీ సభ్యులు హాజరు కాకపోవడంతో అవిశ్వాసాన్ని రద్దు చేస్తున్నట్లు ఆర్డీవో నరసింహమూర్తి ప్రకటించారు.గత నెల 11 తేది రోజున పది మంది సభ్యులు జగిత్యాల జిల్లా ఆర్డీవో కార్యాలయంలో ఎంపిపి, వైస్ ఎంపిపి మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినారు.సంబంధిత సభ్యులకు ఎంపిడివో సంజీవరావు నోటీసులు జారీ చేశారు.మంగళవారం సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో



అధికారులు రద్దు చేశారు.గత వారం రోజుల నుండి నాటకీయ పరిణామాల మధ్య అవిశ్వాస తీర్మానం వీగి కాంగ్రెస్ ఆశలు గల్లంతయ్యాయి.

# ఘనంగా ప్రవాస భారతీయుల దినోత్సవం



డా.జగన్ ఐల్నేనికి సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ప్రవాస భారతీయుల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం జగిత్యాల మండలం మోతె గ్రామంలో రోటరీ-ఆపి-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా మోతె గ్రామానికి చెందిన ఆపి సంస్థ పూర్వ అధ్యక్షుడు డా.జగన్ ఐల్నేనిని సన్మానించారు.మూడు దశాబ్దాల క్రితం జన్మభూమి కార్యక్రమానికి తనవంతు సాయంగా అమెరికాలో స్థిరపడ్డప్పటికీ,స్వగ్రామంను మరిచిపోకుండా,విరాళం అందించడమే కాకుండా,గ్రామ ప్రజలకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించడం,అంబులెన్స్ సౌకర్యం,యశోధ ఆసుపత్రి సహకారంతో వైద్య సౌకర్యాలు,జిల్లా కేంద్రంలోని భగినీ నివేదిత ఆవాసం ఆడపిల్లల కోసం బాలికా విద్యను ప్రోత్సహించడానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించడంలాంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రవాస భారతీయుడు డాక్టర్ జగన్ ఐల్నేనిని ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా సత్కరించడం తమను తాము గౌరవించుకోవడమేనని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,కొత్త ప్రతావ్,ఎన్.రాజు,నురేంధర్‌రావు,రాధికా సంజయ్‌కుమార్,రేణుకారావు అన్నారు.

# శ్రీరాముని అక్షింతలు జెడ్పి చైర్మన్ ఉందా వసంతసురేష్‌కు అందజేత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో గడపగడపకు అయోధ్య రామయ్య వారి అక్షింతలు కార్యక్రమంలో భాగంగా అయోధ్య శ్రీరాముడి దగ్గరి నుండి వచ్చిన పూజిత అక్షింతలు, కరపత్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ శ్రీరాముల అక్షింతలు అందుకున్నారు.అయోధ్య శ్రీరాముని అక్షింతలు అందుకోవడం అదృష్టంగా భావిస్తు ఆ రాముల వారి ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.



# జగిత్యాల వార్త

## పిఆర్సీ కమిషనర్‌తో పెన్షనర్ల భేటి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

పిఆర్సీ కమిషనర్ ఎన్.శివశంకర్‌తో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో భేటి అయినట్లు ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతిపాదించిన పలు ప్రతిపాదనలను కమిషనర్ దృష్టికి తెచ్చామన్నారు.2023 జనవరి నుంచి పిఆర్సీ అమలు చేయాలని,బాకీ పడిన డిఎడిఆర్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఈహెచ్‌ఎస్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్య చికిత్సను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని,సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,కనీస ఫించన్ రూ.25 వేలకు తక్కువ కాకుండా నిర్ణయించాలని తదితర పెన్షనర్స్ ప్రయోజనకర అంశాలు పిఆర్సీలో పెట్టాలని కోరామన్నారు.అంతకుముందు కమిషనర్‌కు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత రావు,ఉపాధ్యాక్షుడు మహమ్మద్ రఫీయుద్దిన్,కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,కార్యదర్శి ఎలదాసరి లింగయ్య,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బదిరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా శ్రావణ్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



బదిరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా అంకతి శ్రావణ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ అబిడ్స్లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ బదిరుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన మాట వినికిడి లోపం గల బదిరుడు అంకతి శ్రావణ్ ఉపాధ్యాక్షునిగా ఎన్నికయ్యారని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.శ్రావణ్ ఉపాధ్యాక్షుడిగా ఎన్నికకావడం పట్ల జగిత్యాల జిల్లా బదిర సంఘం సభ్యులు శ్రావణ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ బదిరుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అన్నారు.తన ఎన్నికకు సోమవారం ఇచ్చిన రాష్ట్ర కమిటీకి, తోటి బదిర సోదరులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి ర్రాష్ష అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిసిన బిజెపి నాయకురాలు భోగ శ్రావణి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి.



## గడప గడపకు అయోధ్య రాముల వారి అక్షింతలు వితరణ

బుగ్గారం,ప్రభాతవార్త : బుగ్గారం మండల కేంద్రంలో గడప గడపకు అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.పలువురు మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని ఆరోజు ప్రజలు ఐదు దీపాలు వెలిగించి ఇంటిపై కాషాయజెండా ఎగురవేయాలని శ్రీరామ జయరామజయ జయ రామ అంటూ 108 సార్లు జపిస్తూ అక్షింతలను తలపై వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాసర్తి రాజిరెడ్డి,కటుకూరి ఆంజనేయులు,సుంకం ప్రశాంత్,గొండ సంతోష్,బొద్దు నరేష్,సుంకం గంగారెడ్డి,దుస మహేష్,కొడిమ్యాల అంజన్న,జంగ శ్రీనివాస్,రేవెల్లి రాజు,సిగిరి అంజిత్‌కుమార్,మూల శ్రీనివాస్,నగునూరి నర్సగౌడ్,బొంతల సతీష్,అవుసుల శ్రీనివాస్,జంగ రవి,బాపన్న,భాస్కర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్‌గుప్తా

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్మెన్ శివ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. కాగా రేకుర్తి కంటి వైద్య నిపుణులు 45 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 31 మందిని ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి అనుపత్రికి తరలించడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ తెలిపారు. ఈ మేరకు రీజినల్ చైర్మెన్ మాట్లాడుతూ జిల్లాలోని కరీంనగర్ పట్టణంలోని రెడ్ క్రాస్ బిల్డింగ్‌లో సుమారు మూడు కోట్ల రూపాయలతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిటి స్కాన్ సెంటర్ ప్రారంభించారు. అతి తక్కువ ధరలకే సిటీ స్కానింగ్ ఎమ్మారై బ్రెయిన్ వివిధ స్కానింగ్‌లు అతి తక్కువ ధరలకే చేయబడునని ఇట్టి సదావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా కనుక సంజీవ్ ప్రమాణ స్వీకారం చేసిన ఆరునెలల వ్యవధిలో జిల్లాలో మూడో స్థానంలో ఉంచినందుకు క్లబ్ అధ్యక్షుడికి, సహకరించిన లయన్స్‌క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపల్లి సరోజన, ఉపసర్పంచ్ గంగా నర్సయ్య, క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సభ్యులు తోట రాజరెడ్డి, కోశాధికారి ఎర్రి జైపాల్‌రెడ్డి, సిఆర్‌ఒ ముత్యాల రమేష్, సభ్యులు సతీష్, రాజు, రాజేంధర్, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కట్టు శబరిమలకి.... నేయ్యాభిషేకం మణికంఠునికి

## శబరిమల యాత్రకు బయల్దేరిన అయ్యప్పస్వాములు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
ఇరుముడి కట్టు శబరిమలైకి...నేయ్యాభిషేకం మణికంఠునికి అంటూ దీక్షలో నినాదంతో గురుస్వామి ఆధ్వర్యంలో మాలధరించి 41రోజుల పాటు వ్రతం ఆచరించి మండలకాలం దీక్ష పూర్తి కావడంతో శబరిమలై జ్యోతి దర్శనం కోసం మంగళవారం ఇరుముడి కట్టుకొని శబరిమాల యాత్ర బయల్దేరి వెళ్ళారు. మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, దొమ్మటి ప్రవీణ్‌లు, ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్, కోజన్‌కొత్తూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాలలో సౌడాల వినోద్ అయ్యప్పస్వామి దీక్ష స్వీకరించిన స్వాములకు నెయ్యి కొబ్బరి కాయను నింపించి మాళికపురౌత _మ్మకు పుజద్రయ్యలతో కూడిన ఇరుముడులు కట్టి ప్రత్యేక వాహనాలతో శబరిమలకు సాగనంపారు.వారి వెంట ఆయా గ్రామాల గురుస్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిఐ,ఎస్ఐ



**ఓదెల, ప్రభాత వార్త:**
రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు వాహనాల స్పెషల్ డ్రైవ్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధీలో మంగళవారం సుల్తానాబాద్ సిఐ జగదీష్ నేతృత్వంలో సుల్తానాబాద్ సర్కిల్ పరిధీలోని ఎస్ఐ లు ఓదెల మండలంలోని ప్రధాన కూడళ్ళలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో ధ్రువీకరణ పత్రాలు లేని ఇన్సూరెన్స్ లేని, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాటిని గుర్తించి కేసు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నామన్నారు. అలాగే 45 వాహనాలకు ఈ చలాన్స్ విధించి, డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఏడు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పలు సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి వాటిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్, సుల్తానాబాద్ ఎస్ఐ కళాధర్ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిపురంలో గడపగడపకు అయోధ్య రాముని అక్షింతలు

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో గడపగడపకు అయోధ్య రాముని చెంత పూజింపబడిన అక్షింతలు మంగళవారం గ్రామంలో గడపగడపకు స్వామి వారి అక్షింతలను సర్పంచ్ గుండేటి మధు యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్ముల బిక్షపతి, గ్యారవేని మహేందర్, బొంకూరి రాజు, గుండేటి మహేందర్, వార్డు సభ్యులు గంధం పద్మ, ఈద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జీఎం



**రామగిరి-ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ను మంగళవారం ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు కలిశారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత ఓసిపి-2 ఉపరితల గని విస్తరణ ప్రాజెక్ట్ కు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.అదేవిధంగా అక్కెపల్లి గ్రామంలో భూ సేకరణ పనులు మరియు బిట్టుపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రం సంబంధించిన వివరాలు మంత్రి శ్రీధర్‌బాబుకు తెలియజేసారు.వారితో పాటు ఏరియా సెక్యూరిటి అధికారి లక్ష్మీనారాయణ,ఏరియా ఎస్టేట్స్ అధికారి ఐలయ్య,డిప్యూటి మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లోప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో అడ్మిషన్ పొందేందుకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 22లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓసి విద్యార్థులకు 200, ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగుల, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు అడ్మిషన్ ఫీజు చెల్లించాలని, ఇతర వివరాల కోసం ఆదర్శ పాఠశాల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా విద్యాశాఖాధికరి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# బిసి సంక్షేమ సంఘం మెట్‌పల్లి మండలం అధ్యక్షుడిగా శివకుమార్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
జాతీయ బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు బిసి సంక్షేమ సంఘం మెట్‌పల్లి మండలం అధ్యక్షుడిగా మంచాల శివకుమార్(వెల్లుల్ల) నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్తర్వులను జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు జారీ చేశారు. ఈ సందర్భంగా మంచాల శివకుమార్ మాట్లాడుతూ తనను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రట కార్యదర్శి గాజుల నాగరాజు, బొమ్మల శంకర్, నేమూరి లక్ష్మయ్య, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, గంగోని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన క్యాంప్‌లో ఉన్న ఎంపిటిసిలు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన బిఆర్ఎస్ ఎంపిటిసిలు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జువ్వాడి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా పార్టీలో చేరిన వారిలో ఇబ్రహీంపట్నం మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, యామాపూర్ ఎంపిటిసి బోర్గం వివేకవర్ధిని, ఇబ్రహీంపట్నం ఎంపిటిసిలు తిమ్మని రాములు, పడాల మమత, దెశెట్టి మమత, రాజరెడ్డి, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నా

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు తమజీతాలు చెల్లించడం లేదని నిరసన తెలుపుతూ మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ మేరకు మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు కార్మికులకు చెల్లించడం లేదని వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించాలని జీతాలతో పాటు పిఆర్‌సిని చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఇట్టి మున్సిపల్ కార్మికుల ధర్నాతో పట్టణంలో చెత్త సేకరణ వాహనాలు నిలిచిపోయాయి. కాగా కమీషనర్, చైర్మెన్ ఖచ్చితమైన హామీ ఇచ్చేవరకు ఇలానే ధర్నాను నిర్వహిస్తామని తెలిపారు.

# వైభవంగా శ్రీలక్ష్మినృసింహస్వామి జాతర

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి మండలంలోని సత్తెక్కపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి నృసింహస్వామి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. ఇట్టి జాతరలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారిని దరి ్శంచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు, గ్రామ స్థానిక నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లో హద్దు రాళ్ళు తొలగించిన పంచాయతీ సిబ్బంది..?



రామగిరి–ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి,లేఔట్ లేకుండా వెంచర్ చేస్తున్న పెద్దపల్లి జిల్లాకు కు చెందిన ఓ ప్రజాప్రతినిధి సంభందీకులు మరియు వారి భాగస్వాములకు చెందిన ఒక రైస్ మిల్లు ఇండస్ట్రీ ఏరియాతో పాటు వ్యవసాయ భూమిలో జరుగుతున్న అక్రమ వెంచర్లో పనులు నిలిపి వేసి మంగళవారం హద్దు రాళ్ళను జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు రామగిరి మండల పంచాయతీ అధికారుల సూచన మేరకు పంచాయతీ సిబ్బంది తొలగించి వాటిని అక్కడి నుండి తరలించారు.కాగా ఇప్పటికే అక్కడ ముందు భాగంలో ఉన్న విలువైన భూములను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా గుంటల్లో భూమిని ప్లాట్లుగా చేసి అధిక ధరలకు విక్రయించగా వెనుక ఉన్న భూములను ఇప్పుడు వెంచర్ చేయడంపై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో మంగళవారం హద్దు రాళ్ళు తొలగించారు. కాగా ఇదే టీం గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం నుండి మొదలు కొని కమాన్‌పూర్ వరకు పెద్ద ఎత్తున వ్యవసాయ భూముల్లో ఎలాంటి లేఔట్,ప్రభుత్వ అనుమతి లేకుండా అనేక వెంచర్లు చేసి గృహ నిర్మాణం మరియు బ్యాంకు లోన్ రాకుండా వినియోగదారులను మోసం చేయడమే కాకుండా పెట్టుబడి ఆశల పేరిట మంథనికి చెందిన అనేక మంది వద్ద లక్షల రూపాయలు తీసుకోని ఇప్పటివరకు ఇవ్వకుండా వారిని బెదిరిస్తూ వీరి చుట్టూ తింపుకుంటూ వారు ఇచ్చిన డబ్బులతో మంథనిలో కోట్లాది రూపాయల విలువైన విలాస భవనాలు నిర్మించారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా కొత్త ప్రభుత్వంలో నైనా ఈ గ్యాంగు అనుచరుల మాఫియా అరాచకాలు ఆగాలని అందుకు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువూరు కోరుతున్నారు...

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డాక్టర్ రాణి ప్రసాద్‌కు స్థానం...

### ఆకులు, పూలతో వివిధ రకాల కళాకృతులు





సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రముఖ సాహితివేత్త కళాభారతి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌కు స్థానం లబించింది. చెట్లకు సంబందించిన తీగలు, పూలు, కొమ్మలు, ఆకులు, పూమొగ్గలు, కాండం, బెరడు, వేర్లు లాంటి అన్ని రకాల పచ్చి మరియు ఎండు వాటితో రాణి ప్రసాద్ కళాకృతులను తయారు చేశారు. పచ్చి, ఎండు వాటితో సుమారు 700లకు పైగా చిత్రాలు తయారు చేయడంతో 2023 సంవత్సరానికి సంబందించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లబించింది. చెట్ల కొమ్మలు, రెమ్మలతో అనేక జంతువుల్ని తయారు చేసి వాటిని మృగయాపురి పుస్తకంగా తీసుకువచ్చారు. వీటిని ఎలా తయారు చేసుకోవాలో కరోనా సమయంలో వ్యాసాలు రాసినందుకు ఖాళీగా ఉన్న తల్లీ పిల్లలకు చైతన్యం కలిగించినందుకు ఈ రికార్డును ప్రదానం చేశారు. గతంలో రాణి ప్రసాద్ ఎనిమిది జాతీయ, అంతర్జాతీయ రికార్డులను సొంతం చేసుకున్నారు. ఆసుపత్రి వ్యర్థాలతో టీచింగ్ ఎయిడ్స్‌ను తయారు చేసినందుకు, మెడికల్ రంగోలే తయారు చేసినందుకు మానవ శరీర అవయవాలకు పొడుపు కథలు రాసినందుకు, సృజనాత్మకత కళాకృతులు చేసినందుకు పలు రికార్డులను రాణిప్రసాద్ సొంతం చేసుకున్నారు. గోంగూర పూలు, జీడి గింజలు, పత్తి కాయలు, చుక్కకూర పూలు, పిస్తషెల్స్ తదితర వాటితో వందలాది చిత్రాలను తయారు చేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లబించడం పట్ల పలువురు సాహితి వేత్తలు రాణి ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

# బాలకార్మిక వ్యవస్థలేని సమాజాన్ని నిర్మిద్దాం

### ఆపరేషన్ స్మైల్ అవగాహనలో వక్తలు





ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 09:

బాలకార్మిక వ్యవస్థలేని సమాజాన్ని నిర్మిద్దామని, ఆపరేషన్ స్మైల్ అవగాహన సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఖానాపురం యుపిహెచ్ కాలనీ బాలాజీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాపికింగ్ యూనిట్ వారి ఆధ్వర్యంలోసురక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ బాలలంతా నిత్యం పాఠశాలకు వెళ్ళి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతిఏటా జనవరిలో నిర్వహిస్తున్న ఆనవాయితీని పురస్కరించుకొని బాలలను వెట్టిచాకిరీ మురికి కూపాల్లోంచి సంరక్షించి తద్వారా విముక్తి అనంతరం పాఠశాలలో చేర్పించి తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు అప్పగించడం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణా అత్యంత హేయమైన చర్యని మన చుట్టూనే వుంటూ మనల్ని గమనిస్తు మాయమాటలు చెప్పి జీవితాలను నాశనం చేయటానికి పొంచి ఉంటారని అలాంటి వాళ్లపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన లైంగిక హింస, అక్రమ రవాణా అరికట్టి 2030 నాటికల్లా బాలలందరిచేత బాల్య వివాహాలు చేసుకోమని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ 10 యస్సై యాకూబ్, మానవ అక్రమ రవాణా నిరోదక విభాగం బాధ్యులు నరసింహారావు, ఎయిడ్ సంస్థ కో ఆర్డినేటర్ కొప్పవరపు శ్రీనివాస్ ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగమణి, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, సతీష్, సుజాత, హెచ్‌యమ్, అంగన్‌వాడీ వర్కర్లు , పిఇటీలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామ చం ద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు.

ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## పోగోట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త:





పోగోట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి బాధితుని అప్పగించినట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు. మంగళవారం కోనరావుపేట మండలం గోవిందరావు తండాకు చెందిన భూక్య మదన్ వారం రోజుల క్రితం సెల్‌ఫోన్ పోగోట్టుకోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అన్నారు. దీంతో సీఈఐఆర్ యాప్ ద్వారా పోయిన రెడ్‌మీ సెల్‌ఫోన్‌ను వెతికి, మదన్ అప్పగించడం జరిగిందని ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు.

## నూతన హంగులతో భవన సముదాయాల నిర్మాణం చేపట్టాలి

### త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి వ్యాపారులకు అందించాలి

### - ఎమ్మెల్యే కూనంనేని, సీఎండీ బలరాం

కొత్తగూడెం, జనవరి 9 – ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణంలోని రైతుబజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎండీ బలరాంతో కలిసి పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేని సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిధిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సింగరేణి అధికారులతో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ భవనాలు పురాతనమైనవి కావడం వల్ల వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులకు చెప్పారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌డిఓకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ డ్రైవర్ల సంఘం

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:

ఆర్‌డిఓ జి.గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ గణేష్‌కు పుష్పగుచ్చాలు అందించి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.అబ్దుల్ హకీమ్, తేజావత్ పంతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు హరినాధ రెడ్డి, జిల్లా ముఖ్య సలహాదారులు మామిడి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వీరారెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎస్‌కే.జానీమియా, నాయకులు ఎస్‌కే.అబ్దుల్ పాషా, ఉస్మాన్, రఫీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలి

- దరఖాస్తుదారులను ఇబ్బందులు పెడితే చర్యలు
- అధికారులు,సిబ్బంది పనితీరు మెరుగుపరుచకోవాలని ఆదేశాలు
- తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీక తనిఖీ - అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరతగతిన పరిష్కారించాలని, ఆదాయ,కుల,నివాస ధ్రువీకరణ పత్రాల మంజూరులో అలసత్వం చేయవద్దనీ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ ఆదేశించారు.మంగళవారం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేసి, పెండింగ్ ఉన్న రెవెన్యూ దరఖాస్తుల వివరాలను ఆరా తీశారు. భూ సంబంధింత ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించాలని తహసీల్దార్ విజయప్రకాష్‌రావును అదేశించారు. అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సకాలంలో స్పందించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలనీ, ఓటరు జాబితాలో డూప్లికేట్,డెత్ ఓటర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన డెటా ఎంట్రీ వేగంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అదేశించారు. అధికారులతో పాటు సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. పెండింగ్‌లో దరఖాస్తులు ఉండ కుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.మరో సారి వచ్చే సరికి పెండింగ్‌లో ఎలాంటి ఫైల్స్ ఉండకూడదని ఖీమ్యానాయక్ అన్నారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణలు ఉన్నారు.

# విద్యార్థినీలలో జీవన నైపుణ్యాలను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** విద్యార్థినీల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు జీవన నైపుణ్యాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తంగళ్ళపల్లి కేజీబీవిలో గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సౌజన్యంతో ప్రయోగాత్మకంగా అమలవుతున్న షేరో ప్రాజెక్టను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమీతో కలిసి పరిశీలించారు. దీనిలో భాగంగా పిల్లలు సైన్స్ పాఠాలు, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ మొదలైన సబ్జెక్టలలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రత్యేక పరికరాల ద్వారా అందిస్తున్న శిక్షన తీరును, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. విద్యార్థులను ఆ కృత్యాలు ఏ విధంగా తయారుచేశారు... వాటి ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థినీలు ఆధునిక ప్రపంచంతో పోటీ పడేలా జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రభావవంతంగా అమలు చేస్తూ జీవన నైపుణ్యాలతోపాటు ప్రాక్టికల్‌గా పాఠశాలు నేర్పించడం ఆక్టివిటీ బేస్ట్ ద్వారా విద్యను అందించడం, ప్రయోగ నైపుణ్యాలు నేర్పించడం, స్వయంగా చేసి చూపించే నైపుణ్యాలను పెంపొందించడం, ఒత్తిని ఎలా ఎదుర్కొవడం, నాయకత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం వంటి కార్యక్రమాల వల్ల తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు దోహదంచేస్తుందని చెప్పారు. సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మిరాజం, కెజిబివి ప్రిన్సిపాల్ శ్యామల తదితరులున్నారు.

# ఈ నెలాఖరుకల్లా కష్టం మిల్లింగ్ లక్ష్యం పూర్తి చేయాలి

- తహసీల్దార్‌లు ప్రత్యేక దృష్టి సారించి టార్గెట్ పూర్తి చేయాలి
- వారం రోజుల్లో రెవెన్యూ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
- ప్రజాపాలన డేటా ఎంట్రీ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా అనురాగ్ జయంతి
- జిల్లాలోని ఆర్‌డిఓలు, తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 09, ప్రభాతవార్త :** జిల్లాలో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)కి రైస్ మిల్లర్‌లు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ నెలాఖరులోగా పూర్తి అయ్యేలా తహసీల్దార్‌లు మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐడిఓసి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్‌లతో సిఎంఆర్ డెలివరీ వేగవంతం, భూ సంబందిత ఫిర్యాదుల పరిష్కారం, ఓటు నమోదు దరఖాస్తుల పరిష్కారం సహ పలు అంశాలపై ఆర్‌డిఓలు, తహసీల్దార్‌లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్‌లు రోజువారి టార్గెట్ నిర్దేశించుకుని బియ్యం సేకరించాలన్నారు. హైకోర్టు, ఇతర న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టలన్నారు. కోర్డు ఆర్డర్ ప్రకారం టైమ్‌లైన్‌లో ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పెర్కోన్నారు. భూ సంబందిత ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరిగేలా చూడాలని ఈ అంశంలో ఎల్లారెడ్డిపేట పనితీరు బాగుందని కలెక్టర్ ప్రశంసించారు. కోనరావుపేట మండలంలో అపరిష్కృత ఆర్జీలు ఎక్కువగా ఉన్నాయని తహసీల్దార్ పనితీరు బాగలేదని మందలించారు. తహసీల్దార్‌లు అందరు భూ సంబందిత ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. మీ సేవ సర్వీసెస్ పెండింగ్‌పై కలెక్టర్ సమీక్ష జరిపారు. తంగళపల్లి, కోనరావుపేట, బోయినపల్లి మండలాలలో ఆదాయ సర్టిపికేట్ సంబందిత దరఖాస్తులు చాల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రేపటికల్లా ఆ దరఖాస్తులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలు, ప్రజా పాలన ఇతర కార్యక్రమాలు ఉన్న రోటీన్ జాబ్ తహసీల్దార్‌లు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వెంటనే మీ సేవా సర్వీసెస్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను మిషన్ మోడ్‌లో పరిష్కరించాలన్నారు.



తంగళపల్లి మండల సర్వేయర్ పనితీరు బాగలేదని అతనిపై చార్జెస్ ప్రేం చేయాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్‌కు సూచించారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో డబుల్, డూప్లికేట్, డెత్ ఓటర్లు లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేయలన్నారు. ప్రజాపాలన డేటా ఎంట్రీ వేగంగా క్వాలిటీగా జరిగేలా తహసీల్దార్‌లు మానిటర్ చేయలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్, పూజారి గౌతమి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, జిల్లా పౌర సరఫాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరి చంటి యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా చంటికి కెటిఆర్ బర్తడే సందర్భంగా స్వీట్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్తడే విషెస్ తెలిపిన కెటిఆర్ చంటి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గండి లచ్చపేట గ్రామానికి చెందిన ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మోతే మహేష్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్‌లు ఉన్నారు.

వార్త కథనానికి స్పందన

## పల్లె దవాఖాన దారి సమస్యకు స్పందించిన గ్రామ సర్పంచ్

- దవాఖాన ముందు నుంచి మట్టి తరలింపు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండల కేంద్రంలోని పల్లె దవాఖానకు పోయేందుకు పాలకులు దారేశారు. కొద్ది రోజులుగా దవాఖాన ముందును మట్టిని పోశారు. సోమవారం 'వార్త' దిన పత్రికలో దవాఖానకు దారేది అనే కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన సర్పంచ్ పోకల రేఖ దవాఖాన ముందు మట్టిని ట్రాక్టర్ల సహాయంతో అక్కడి నుంచి మరోచోటకు తరలించారు. దవాఖాన ముందుకు ఉన్న మట్టిని కాస్త చదును చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికులకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు పల్లె దవాఖాన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దవాఖానకు కరెంట్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరలోనే పూర్తి చేయించి, వినియోగంలోకి తీసుకవస్తామన్నారు.

## 15 నుంచి వస్త్ర పరిశ్రమ బంద్

- పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తుల యజమానుల నిర్ణయం

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 09, ప్రభాతవార్త :** గత కొద్ది మాసాలుగా పాలిస్టర్ వస్త్ర పరిశ్రమలో పూర్తి స్థాయిలో మాంద్యం నెలకొన్న కారణంగా ఈ నెల 15 నుంచి పవర్‌లూం పరిశ్రమ, వార్పిన్ యూనిట్లను పూర్తి స్థాయిలో బంద్ చేయనున్నట్లు పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని పాలిస్టర్ ఉత్పత్తిదారుల సంఘ భవనంలో ఉత్పత్తిదారులు సమావేశమయ్యారు. మాంద్యం పాలిస్టర్ ఉత్పత్తులపై తీవ్ర ప్రబావం చూపడంతో పాలిస్టర్ వస్త్రం నిలువలు గోదాముల్లో పేరుకపోయాయని తెలిపారు. హైదరాబదాద్ తదితర ప్రాంతాలలో మార్కెట్‌కు అనుగుణంగా పాలిస్టర్ వస్త్రం అమ్మడం లేకపోవడంతో కొత్త ఉత్పత్తులకు ఆర్డర్ లేక ఆసాములు, కార్మికలకు పని కల్పించలేకపోతున్నామని పెర్కోన్నారు. మాంద్యం కారణంగా పవర్‌లూం పరిశ్రమ, వార్పిన్ యూనిట్లను ఈ నెల 15 సోమవారం నుంచి బంద్ చేయనున్నట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బంద్‌కు ఆసాములు, కార్మికులు, అనుబంద రంగాల కార్మికులు సహరించాలని కోరారు. ఈ సమావేశంలో పాలిస్టర్ ఉత్పత్తి దారుల సంఘం అద్యక్షులు మండల సత్యం, ప్రధాన కార్యదర్శి వెల్దండి దేవదాస్, ఉపాద్యక్షులు బూట్ల నవీన్ కుమార్, సహయ కార్యదర్శి పోరండ్ల మల్లేశం, కోశాదికారి శ్రీరాం సత్యం, యజమానులు దూడం శంకర్, దూడం భూమయ్య, గాజుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవ్-2024



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో చూడచక్కగా వెల్లివిరిసే విధంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవ్-2024కు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విచ్చేసారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహావిష్ణువు, గౌరీమాత విగ్రహాలకు పూజ చేసి వేడుకలను ప్రారంభించారు. పూజకు ముందు వారు జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగలు ఆనందాన్ని పంచుతాయని, ప్రేమ అప్యాయతలకు నిలయమని అన్నారు. సంక్రాంతి సిరిసిపందలను తెచ్చిపెట్టే పండుగని, పల్లె వాతావరణాన్ని పరిరక్షించే సందేశాన్ని అందజేయచ్చునని, పండుల విశిష్టతను వ్యాపింపచేసిన వారమవుతామని చెప్పారు. సంక్రాంతి పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా గొప్పగా భేదభావాలను పక్కనపెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ, వాయనాలు ఇచ్చుకుంటూ, మధురానుభూతిని ఆశ్వాదిస్తారని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని తెలుపుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపటుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలలో వివిధ ఆకర్షనీయమైన రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్శించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి వైభవం అనే నాటాకం ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు వివిధ రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేశారు. పల్లె వాతావర్ణం కన్నులకు కట్టేవిధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం, పిండి వంటల తయారీ, నారు వేయడం, గంగిరెద్దుల ఆఆటలు, బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జి పర్సన్‌గా బాధ్యతలు స్వీకారం



**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జి పర్సన్‌గా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో గ్రంధాలయం ఇంచార్జి పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన లైబ్రరీలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ.. లైబ్రరీలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ అప్పులు ఎట్లా తీరుస్తారు

**- గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారు - ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇవ్వాలి**

**- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అప్పులు ఎట్లా తీరుస్తారో... ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎలా అమలు చేస్తారో తెలపాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. వికసిద్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం వేములవాడ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలుచేస్తే సంతోషిస్తామని, అప్పుల పేరుతో కాలయాపన చేస్తే ప్రశ్నిస్తామని అన్నారు. గత ప్రభుత్వం లాగా అహంకారపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తే బిఆర్ఎస్‌కు పట్టిన గతే వీరికి పడుతుందన్నారు. రేషన్ కార్డు ప్రాతిపదికన 6 గ్యారెంటీలను అమలు చేస్తామంటే పేద వాళ్లకు న్యాయం జరుగదని అన్నారు. ప్రజలకు సత్వర న్యాయం జరగాలంటే కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. అప్పుల బారీ నుంచి గట్టేక్కాలి అన్నా... సంక్షేమ పథకాలకు నిధులు కావాలన్న కేంద్ర సాయం తప్పనిసరి అని తెలిపారు. కేంద్రం నుంచ,ఇ ఎక్కువ నిధులు రావాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా బిజెపి ఎంపీలను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని అన్నారు. నయీమ్ ఆస్తులపై వెంటనే సీట్ విచారణ చేపట్టాలని తెలిపారు. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయని మాట్లాడారు. డ్రగ్స్ కేసుపై విచారణ చేపట్టి ఎంత పెద్దవాళ్లు ఉన్న బయటకు తీయాలని అన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని చెప్పారు. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయట పెట్టాలని, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసు నీరు గార్చింది ఎవరో వెలికి తీయాలని కోరారు. 317 జీవో సవరిస్తారా లేదా చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గ్లోబరీనా సంస్థ తప్పిదాల వల్ల ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమా కాదా చెప్పాలని అన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది బిజెపి ఎంపీలు గెలిస్తే ఎక్కువ నిధులు వస్తాయని, తెలంగాణ సమాజం ఆలోచించి బిజెపిని గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీ ఇండిపై, మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు ఆదేశం ఫలితం అనుభవిస్తుందని అన్నారు. దీంతో ఇండియా అంతా ఒక్కటైందని, బాయ్ కాట్ మాల్దీవులు అనే హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేసిందని అన్నారు. అక్షయ్ కుమార్, సచిన్ టెండూల్కర్ లాంటి ఎంతో మంది ప్రముఖులు మాల్దీవులకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని, దేశీయ టూరిజం అయిన లక్ష ద్వీప్‌ను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు, కార్యకర్తలున్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు కాంస్య పథకాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయ స్థాయి ఫుట్‌బాల్, టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు సాధించిన సందర్భంగా మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు కళాశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరిచిన వారిని పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో 2023 డిసెంబర్ 29వ తేదీ నుండి 2024 జనవరి 1 వరకు తమిళనాడులో జాతీయ స్థాయి ఫుట్‌బాల్, టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో కళాశాలకు చెందిన ఎల్.నీక్షీత్, జి.సిరిశరణ్ అత్యుత్తమ ప్రదర్శనతో ఘన విజయం సాధించడమే కాకుండా కాంస్య పతకాలు సాధించడం చాలా హర్షదాయకమని తెలిపారు. విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్‌లో జరిగే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాలను నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


## షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు 3వ సౌత్‌జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసినటుంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షూటింగ్ బాల్‌లో చాలా విషయాలు నేర్చుకునేవి ఉంటాయని, ప్రత్యేకంగా విజయాలను సునాయసంగా సాధించవచ్చని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు ఇతర అంశాల్లో విజయం సాధ్యం చేసేవిధంగా ఉంటాయని చెప్పారు. ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని వారు సూచించారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరిచిన వారిని పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హబూబాబాద్ జిల్లాలో నిర్వహించబడిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన సిహెచ్‌అసిష్ 9వ తరగతి, శ్రీనాయన్ బాలాజీ 9వ తరగతి, వి.సాత్విక 10వ తరగతి ఉత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా ఈ నెలలో విజయవాడలో నిర్వహింపబడే 3వ సౌత్‌జోన్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారని హర్షం వ్యక్తం చేశారు. 3వ సౌత్‌జోన్ షూటింగ్ బాల్ పోటీలలో కూడా అద్భుత ప్రదర్శన కనబర్చి ఘన విజయాల వైపు పయనించాలని ఆకాక్షించారు. ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు 68% డాటా ఎంట్రీ పూర్తి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్**



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాపాలన ధరఖాస్తులు 68 శాతం డేటా ఎంట్రీ పూర్తి చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. మంగళవారం రోజున మండల, డివిజన్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన ధరఖాస్తుల డేటా ఎంట్రీపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ పకడ్బంధీగా, తప్పులు లేకుండా చేయాలని అన్నారు. సూపర్ వైజింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈరోజు సాయంత్రం వరకు జిల్లావ్యాప్తంగా 68 శాతం డేటా ఎంట్రీ చేయడం జరిగిందని, కొన్ని మండలాలు, మున్సిపాలిటీలలో డేటా ఎంట్రీ వేగం పెంచాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 3,32,601 ధరఖాస్తులకు గాను మంగళవారం సాయంత్రం వరకు 2,24,896 ధరఖాస్తుల డేటా ఎంట్రీ చేయడం జరిగిందని, ఇంకను 1,07,705 ధరఖాస్తులలో ఈరోజు రాత్రి వరకు పలు మండలాల్లో పూర్తి చేయడం జరుగుతుందని, మిగిలిన మండలాలు, మున్సిపాలిటీలలో ప్రణా ళికలతో క్వాలిటీ డేటా ఎంట్రీ పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, నియెజక, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ముందస్తుగా సంక్రాంతి వేడుకలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఎస్‌విజెసి కళాశాల విద్యార్థులు రాబోయే సంక్రాంతి పండుగను కనుల విధంగా అత్యంత వైభవంగా ఆటపాటలతో సంప్రదాయ పద్ధతిలో, ముత్యాల ముగ్గులతో, డుడు బసవననతో అంగరంగ వైభవం పల్లె వాతావరణం కళ్లెకు కట్టిన విధంగా పండుగను కళాశాలలో ఉపాధాయ బృందంతో పాటు తల్లిదండ్రులు అందరరూ కూడా ఈ యొక్క వేడుకలలో పాలుపంచుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, రామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థులతో పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు పండుగ యొక్క ప్రాముఖ్యత తెలియడానికి సంప్రదాయపరంగా ఈ యొక్క వేడుకను జరుపుకున్నట్లు వివరించారు.

## పల్లె ప్రకృతి వనాల బాధ్యత ఎవరిది...?? గాలికి వదిలేసిన అధికారులు

**10 లక్షల నష్టం వాటిల్లిన నిమ్మకు నీరెత్తనట్టు పాలకవర్గం**
**పై అధికారులకు సమాచారం తెలిపిన కార్యదర్శులు**
**అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు**
**గతంలో ఇల్లందకుంట స్మశాన వాటికలో ఇదే తంతు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఇల్లందకుంట మండలం సిరిసేడు రెవెన్యూ పరిధిలోని ఎర్రగుట్టల వద్ద పెంపు చేస్తున్న మూడు గ్రామాల పల్లె ప్రకృతి వనాలలో రెండు గ్రామాలకు చెందిన సిరిసేడు, భోగంపాడు గ్రామాల పల్లె ప్రకృతి వనాలు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి వాహనంతో మొక్కలను పూర్తిగా తొలగించగా నీరెత్తినట్టు ఉండడం ఫిర్యాదు చేసిన పోలీస్ శాఖ పని తీరు గ్రామ పాలకమండలి తీరు పట్టించుకున్నట్లు లేకపోవడం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరిసేడు గ్రామ కార్యదర్శి అంకూస్ తెలిపిన వివరాల ప్రకారం.... సిరిసేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని ఎర్రగుట్టల వద్ద మూడు గ్రామాల పల్లె ప్రకృతి వనాలు పెంపు చేస్తుండగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి పల్లె ప్రకృతి వనానికి సుమారు 5 లక్షల చొప్పున ఖర్చు చేసి పెంపు చేశామని, ఏపుగా పెరిగిన మొక్కలని చెట్లని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి జెసిబి వాహనంతో తొలగించారని తెలిపారు. పల్లె ప్రకృతి వనం పరిసర ప్రాంత రైతులు ప్రకృతి వనం తొలగించినట్లు సోమవారం ఉదయం 8 గంటలకు సమాచారం ఇవ్వడంతో ఇల్లందకుంట ఎంపిడిఓ శంకరయ్య, ఏపిఓ రవి కుమార్ లకు సమాచారమిచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించామని, మూడు గ్రామాల పల్లె ప్రకృతి వనాలలో సిరిసేడు, భోగంపాడు రెండు గ్రామాల ప్రకృతి వనాలను ఎకరం భూమిలో సుమారు 4వేల చెట్లు జెసిబి వాహనంతో పూర్తిగా తొలగించారని వాటిపై ఇప్పటికి సుమారు 10 లక్షల ఖర్చు చేశామని తెలిపారు. అనంతరం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో పల్లె ప్రకృతి వనాలని తొలగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేసినప్పటికి పోలీస్ శాఖకు సంబంధించిన ఇంటర్నెట్ సమస్యతో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని ఎస్ఐ రాజ్‌కుమార్ తెలపడంతో మళ్ళీ మరుసటి రోజు మంగళవారం వెళ్ళినప్పటికి ఎఫ్ఐఆర్ ఇంకా నమోదు కాలేదని ఫిర్యాదు ఇచ్చినట్లుగా రిసివుడ్ కాపీ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఇదే విషయమై ఇల్లందకుంట ఎంపిడిఓ శంకరయ్య, ఏపిఓ రవి కుమార్ లను వివరణ కోరగా సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి జిల్లా స్థాయి పిడిడిఆర్డిఏలకు ఇతర అధికారులపై ఫిర్యాదు చేశామని చెప్పారు. పల్లె ప్రకృతి వనాలకు సంబంధించి మొదటి రెండు సంవత్సరాలు వాటి నిర్వహణకు అయ్యే ఖర్చులు, మొక్కల సరఫరా అందిస్తామని, ఆ తర్వాత పూర్తి బాధ్యతలు గ్రామపంచాయతీ పాలకమండలి అధికారులపై ఉంటాయని, వాటిని సక్రమంగా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత వారిదేనని తెలిపారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**– అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని, అదే సమయంలో సమాంతరంగా మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అత్యంతకఠినంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏసిపి తులా శ్రీనివాస రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ హనుమ నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ, విద్యా శాఖకు చెందిన అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు బిఎంస్ ధర్నా




**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ 200 మందితో మహాధర్నాను మంగళవారం నిర్వహించింది. ఈ సందర్భంగా అడిషనల్ జనరల్ మేనేజర్‌కు యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట కార్మికులకు వేతనాలు చెల్లించాలని, బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ భవిష్యత నిధి కుంభ కోణంపై సిబిఐ ద్వారా విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, శ్యాంసుందర్, కొమురయ్య, సువర్ణ, భూలక్ష్మి, స్వరూప, ఎల్లావుల కోటయ్య, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, తుమ్మ గట్టయ్య, నర్సింహులు, సతీష్, భీమునిపల్లి నారాయణ, చీకట్ల మల్లేశం, మునగంట్ల మల్లేష్, తిరుపతి, సాంబయ్య, పి.వెంకటేష్, రమేష్ గౌడ్, బోడకుంట శ్రీధర్, మాదగిరి నరేష్, కొప్పుల సత్యనారాయణ, లక్ష్మణ్, రాజు, రవీందర్ తదితరులున్నారు.

## ఎన్‌హెచ్ఆర్సీ మండల అధ్యక్షులుగా పాక కుమార్ స్వామి నియామకం..



**కమలాపూర్, ప్రభాత వార్త:**
జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్‌హెచ్ఆర్సీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర ఈసీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కమిటి నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పూజారి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శ్రీకాంత్ హాజరైనారు. మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి మండల అధ్యక్షులు పాక కుమారస్వామి, ఉపాధ్యక్షులు గోల్కొండ బిక్షపతి, బొమిరి అరుణ, ప్రధాన కార్యదర్శి జక్కుల రమేష్, సంయుక్త కార్యదర్శి నరిగే ఓదెలు, అధికార ప్రతినిధి మేకల రవి ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటి హన్మకొండ జిల్లా అధ్యక్షులు పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకునేలా మా సంస్థ తోడ్పాటు అందిస్తుందని అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం హక్కుల ఉల్లంఘన జరిగిన అధికార దుర్వినియోగం జరిగినా వాటిపై న్యాయం జరిగే వరకు ఎన్‌హెచ్ఆర్సీ ఎల్లవేళలా ముందు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# హుజూరాబాద్ వార్త

## జనవరి 22న దేశవ్యాప్తంగా దీపావళి..



జమ్మికుంట, ప్రభాత వార్త: జనవరి 22న దేశవ్యాప్త దీపావళి అని రాము తీర్థ ట్రస్ట్ సభ్యులు పొనగంటి శంకరయ్య, ఆకుల రాజేందర్ అన్నారు. అయోధ్య శ్రీరామ దేవాలయం పునర్ ప్రతిష్ఠ సందర్భంగా దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొల్పే విధంగా ఉండాలని ప్రజలను కోరుతూ జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో ప్రతి ఇంటికి శ్రీ అయోధ్యలోని అక్షింతలని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి రవి (బిజెఆర్), ఆకుల కిషన్, రావుల మైపాల్, ఆకుల పోచయ్య, బుడుగుల రవి కుమార్, అనేక మంది మహిళా భక్తులు ఊరేగింపుతో ఇంటింటికి అక్షింతల్ని పంపిణీ చేసి తమ భక్తి భావాన్ని చాటారు.

## ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల కమిటీ ఎన్నిక
## మందకృష్ణ మాదిగ ద్వారానే వర్గీకరణ సాధ్యం



కమలాపూర్, ప్రభాత వార్త: మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో మాదిగ యువకులతో ఎమ్మార్పీఎస్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటిని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల కమిటి అధ్యక్షులు పొడేటి రాజు, మండల ఉపాధ్యక్షులు మాట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శులు పుల్ల రవితేజ, కార్యదర్శి ప్రేమ్ చంద్, సహాయ కార్యదర్శి మాట్ల వెంకటేష్ మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మన లక్ష్యంగా అందరూ పనిచేయాలని, మందకృష్ణ మాదిగ ద్వారానే వర్గీకరణ సాధ్యం అని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటిని నియమించారు.

## సింగరేణి ఆర్జీ 1కు వచ్చిన డివైడిజి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో బంగ్లాస్ ఏరియాకు డివైడిజి ఎలక్ట్రికల్ అజయ్ సింగ్ మంగళవారం వచ్చారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆయనకు పూలబొకే అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. ఆర్జీ 1 ఏరియాలో నిర్వహించే ఆర్జీ రీయిన్ ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇంటరాక్టివ్ సెషన్ కోసం ఆయన ఇక్కడకు వచ్చారు. స్వాగతం పలికిన వారిలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ సాంబయ్య, ఎస్‌ఓటుజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఎజిఎం ఈఅండ్ఎం రామ్మూర్తి తదితరులున్నారు.



# ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో నిర్లక్ష్యం వహించవద్దు

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

## ముత్తారం ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పరిశీలన

## లక్కారం ప్రభుత్వ పాఠశాల సందర్శన



ముత్తారం, ప్రభాతవార్త: ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో నిర్లక్ష్యం వహించవద్దు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సూచించారు. ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరంగా చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఆన్‌లైన్ నమోదుకు సిబ్బంది సరిపోకపోతే ఇతర శాఖల నుంచి తీసుకు వచ్చి దరఖాస్తుల ఆన్‌లైన్‌ను ఈ నెల 13 వరకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందుగా మండలంలోని లక్కారం జడ్పీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సందర్శించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సారి మంచి ఫలితాలను రాబట్టాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడిన అనంతరం పాఠశాల ఆవరణను, తరగతి గదులను పరిశీలించారు.

**బోరింగ్ పంపును వినియోగంలోకి తీసుకు రావాలని వినతి...**

మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో గల ప్రభుత్వ చేతి పంపును ఓ వ్యక్తి అక్రమంగా వినియోగిస్తున్నాడని అదనపు కలెక్టర్‌కు గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే వినియోగంలోకి తేవాలని సదరు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాదవ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

# సర్టిఫికేట్స్, లైసెన్స్‌ల ప్రదానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమిడియేషన్ మేషన్స్ కింద స్వయం ఉపాధి పొందే శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రభావిత గ్రామాల మహిళలకు స్వయం ఉపాధి పొందే విధంగా అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రిప్యూనర్స్ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత జ్యూట్ బ్యాగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ, యువతకు లైట్ మోటార్ వెహికిల్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో సర్టిఫికేట్స్, లైసెన్స్‌లను అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి హాజరై మహిళలకు సర్టిఫికేట్స్, యువతకు డ్రైవింగ్ లైసెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, వైపిఎం ఎస్.వేణుగోపాల్, పెంచికల్‌పేట సర్పంచ్ వెంకటేష్, చందనాపూర్ సర్పంచ్ శంకర్, ఏఐటియుసి నాయకులు ప్రకాష్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలి



ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ సంఘం మండల శాఖ నాయకులు కోరారు. మంగళవారం అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వం అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించడంతోపాటు 50లక్షల నిధులు మంజూరు చేసింది, అయితే ఈ నిధులతో భవనం పూర్తి స్థాయిలో నిర్మాణం కాలేదని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మరో 60లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ భవనాన్ని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 50 కిలోల సన్న బియ్యం అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన ఇల్లందుల లక్ష్మి అనే నిరుపేద మహిళ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మంగళవారం మద్దికుంట గ్రామానికి వెళ్లి బాధిత నిరుపేద కుటుంబ సభ్యులను వారి నివాసం వద్ద పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ 50 కిలోల సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింహులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బదావత్ గోవర్ధన్ నాయక్, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య, సీనియర్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డి, మంగలి రాజమల్లయ్య,గ ణేష్ తదితరులున్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# నరసింహ స్వామిని దర్శించుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ లక్ష్మి నర్సింహ స్వామిని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు దర్శించుకున్నారు. నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ట్రస్ట్ సభ్యులు సెస్ చైర్మన్ చిక్కాల రామారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు పడిగెల రాజు, రాపల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, సామల రమేష్, బాలకృష్ణ, సుద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సూచనలు పాటించండి... ఇల్లు భద్రంగా ఉంచుకోండి

## గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తాళం వేసి పండక్కి ఊరికి వెళ్తున్నారా... పోలీసుల సూచనలు పాటించాలని... ఇల్లు భద్రంగా ఉంచుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఒక ప్రకటనలో సూచించారు. స్వగ్రామాన్ని వదిలీ, జీవనోపాధి కోసం పట్టణాల్లో ఉండే వారు, సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో పండుగ జరుపుకోవడానికి, ఇంటికి తాళం వేసి తమ స్వగ్రామాలకు వెళ్తుంటారని, పండగ జరుపుకొని ఆనందంగా ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగల గొట్టి, ఇంట్లో దొంగలు పడి, ఇంట్లో దాచుకున్న సొమ్ము, బంగారు నగలు దోచుకొని పోవడంతో ఆనందం ఆవిరై పోయి ఇంటి యాజమానులు తీవ్ర ఆందోళనకు గురి కావడం జరుగుతుంటుందని తెలిపారు. పండక్కి ఊరు వెళ్లే ప్రతీ ఒక్కరూ పోలీసు శాఖ సూచనలను పాటించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లకుండా, ఇంటి వద్ద ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలని, ఒక వేళ ఇంటి వద్ద ఎవ్వరినీ ఉంచే పరిస్థితి లేకపోతే, పక్క ఇంటి వారినైనా తమ ఇంటివైపు ఒక కన్ను వేసి ఉంచమని చెప్పాలని, ఊరికి వెళ్లే ముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు లేకుండా జాగ్రత్త వహించాలని, వీలైతే బ్యాంక్ లాకర్‌లో నగదును, బంగారు ఆభరణాలను దాచుకోవాలని, బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్న బంధువులు లేదా స్నేహితుల వద్ద ఉంచి వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా పండగలకు బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజమని, ఆ సమయంలో బస్సు ఎక్కే క్రమంలో దొంగలు మీ పక్కన తోసుకుంటూ వెళ్లి మీ పాకెట్‌లో ఉన్న డబ్బులు, మొబైల్ ఫోన్స్ కొట్టేదం, మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారని, బస్సు ఎక్కే సమయంలో మిమ్మల్ని తోసుకుంటూ వెళ్లే వారిపై తమ దృష్టి పెట్టాలని సూచించారు. కొంత మంది విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగ్, పర్స్‌ను, సంచిని లేక సూట్ కేస్‌లను బస్సు సీట్‌లో ఉంచి, నీళ్ల బాటిల్ కోసమో, వాష్ రూమ్ కోసమో, టీ తాగి రావడానికి బ్యాగ్‌ను వదిలి వెళ్తుంటారని, బస్సు సీట్ బ్యాంక్ లాకర్ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, బ్యాగ్ వదిలీ వెళ్లిన వారు తిరిగి వచ్చే సరికి బస్సు సీటులో తాము పెట్టిన తమ విలువైన ఆభరణాలు,నగదు ఉన్న బ్యాగ్ మాయమై పోయే అవకాశం ఉందని, సీటుపై ఆశ మొదటికే మోసం తెచ్చే అవకాశం ఉంటుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత దసరా సందర్భంగా పోలీసుల సూచనలు పాటించకుండా ఉన్న ఇంట్లో 20 తులాల బంగారం దొంగతనం జరిగిందని తెలిపారు. పోలీసుల సూచనలు పాటించాలని, ఇల్లును భద్రంగా ఉంచుకోవాలని సిఐ సూరం వేణుగోపాల్ సూచించారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోతాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**36 పరీక్ష కేంద్రాల ఏర్పాటు**
**దళారులను నమ్మి మోసపోవద్దు**
**ప్రిన్సిపాల్ పి. మంగతాయరు**



చొప్పదండి ప్రభాతవార్త: జవహర్ నవోయ విద్యాలయ 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఉమ్మడి జిల్లా కరీంనగర్ వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నవోదయ ప్రిన్సిపాల్ పి.మంగతాయరు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 20 న శనివారం ఉదయం 11.30 గంటల నుండి 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. 6వ తరగతిలో 80 సీట్లు ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 7105 మంది విద్యార్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహణకు 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఆన్‌లైన్‌లో తమ హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్‌లో ఏవైన ఇబ్బందులు ఎదురైతే 9490395216, 9966759402, 9030426686 హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. దరఖాస్తులో కులం కేటగిరి అర్బన్ రూరల్ పుట్టిన తేదీ జెండర్ నమోదులో తప్పిదాలు జరిగినట్లయితే అన్ని ఆధారాలతో ఈనెల 16లోపు జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి అధికారులను సంప్రదించి సవరించుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు దళారులను ఆశ్రయించవద్దని వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రవేశ పరీక్షను పారదర్శకంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహిస్తామని ఎలాంటి అవకతవకలకు తావు ఉండదని అన్నారు. విద్యార్థులు సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

# చొప్పదండి వార్త



## స్నేహితుల ఆర్థిక సహాయం



జూలపల్లి,ప్రభాతవార్త : ఆర్థిక సహాయం అందజేత, ఈమేరకు మంగళవారం రోజున జూలపల్లి హై స్కూల్ 1992-95 వ సంవత్సరంలో తమతో కలిసి పదవతరగతి వరకు చదువుకొని, అనారోగ్య కారణాలతో మరణించిన పి.కవితకు(కుమ్మరికుంట) తోటి విద్యార్థిని, విద్యార్థులు భాస్కరా స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కవిత ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాడెం మల్లారెడ్డి, తమ్మడవేణి మల్లేశం, కొండపల్లి సతీష్, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్యగౌడ్, కోడూరి శ్రీనివాస్, తుమ్మ తిరుపతి, కంకణాల శ్రీనివాస్, పదవతరగతి మిత్రులందరి తరపున ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.

## బాల్య వివాహల నిర్మూలనకు కృషి చేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**

బాల్య వివాహల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ వారి సహకారాన్ని అందించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిటి సభ్యులు అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 6వ వార్డు, 7వ వార్డు, 8వ వార్డు, 13వ వార్డులలో అంగన్‌వాడి కేంద్రంలో ఈ సమావేశాన్ని నిర్వహించగా లయన్స్ క్లబ్, పలు యువత కమిటిలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాలికలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. వ్యక్తిగత సంరక్షణ కలిగి ఉండాలని వివరించారు. కొన్ని ప్రదేశాలలో బాలికలు అపహరణకు గురి అవుతున్నారని దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ సమితి సభ్యులతోపాటు అంగన్‌వాడి ఉపాధ్యాయులు దేవమణి, వినయశీల, సులోచన, స్వరూప, గొలిపెల్లి లలిత, కోమల, ఆయా, లక్ష్మణ్, పలువురు తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు



జూలపల్లి,ప్రభాతవార్త : ఆలయ హుండీ లెక్కింపు, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఉగాది నుండి ప్రస్తుతం 34 వేల ఒక వంద 20 రూపాయలుగా వచ్చాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టాల మల్లేశం, వైస్ చైర్మన్ కొప్పుల మహేష్, బెజ్జంకి రమేష్, బండి స్వామి, తుమ్మ సతీష్, వజ్రారెడ్డి, పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలి



**యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) 2024 కాలమానిని మంగళవారం రాగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం మొగిల లచ్చయ్య ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని అర్ధాంతరంగా నిలిచిపోయిన బదిలీలు ప్రమోషన్స్ చెపట్టి, స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే ఉద్యోగులకు అశించిన ఆర్థిక ప్రయోజనాలు లభించాలని ఇహెచ్ఎస్ వంటి ఇతర సౌకర్యాలు కల్పన జరిగిందని విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉద్యోగులకు విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు ఎగదండి భబిత జిల్లా కార్యదర్శి పల్నాటి శ్రీదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటి సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో బాలల పరిరక్షణ కమిటి సమావేశాన్ని గ్రామ సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల బాలికలకు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బాలికలు ఎలా జాగ్రత్తగా నడవాలని వ్యక్తిగత సంరక్షణ కలిగి ఉండాలని వివరించారు. బాలికలకు షీటీం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సమాజంలో బాలురులు ఎంత బాధ్యత ఉందో బాలికలకు కూడా అంతే బాధ్యత ఉందని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో బల కార్మికుల నిర్మూలనకై వారియొక్క తల్లిందడ్రులకు చదువుపై, చదువుకుంటే సమాజంలో పిల్లలకు వచ్చే గుర్తింపు ఏ విధంగా ఉంటుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎఎన్ఎం, విఎఓలు, మహిళా సంఘం నాయకురాలు, యువజన సంఘాలు, త పెద్దలు, పూజారి, రక్షకబటులు, అంగన్‌వాడీ టీచర్స్, బాల బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీయూ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఎలిగేడు,ప్రభాతవార్త : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్ డైరీని మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగానికి ఎస్టీయూ సేవలు అందించడంలో ముందుంటుందన్నారు. ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల సబస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకువస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన సిపిఎస్ రద్దు చేస్తామని తెలిపారు. ఎస్టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మెరుగు సతీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సానుకూలంగా విని పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నడిపెల్లి సంతోష్‌కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మాధవాచారి, రాష్ట్ర కమిటీ సభ్యులు తొట్ల రాజు, గాండ్ర దేవేందర్రావు, పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేతిపల్లి మహేందర్‌రెడ్డి, పైజుద్దీన్ సమ్మయ్య, రాజేందర్, సత్యనారాయణ, నర్సింగం, రమేష్, శ్రీనివాస్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మల్లికార్జున్, అంజయ్య, రాజశేఖర్, శ్రీధర్, సదానందం, శ్యామ్, కుమార్, సతీష్‌లు పాల్గొన్నారు.



## జూనియర్ బాలికలకు IIన హ్యాండ్ బాల్ సెలక్షన్స్

**రామడుగు ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కూల్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ గర్ల్స్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సెలక్షన్ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15 నుండి 17 వరకు అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక పోటీలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులు సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్‌ను సంప్రదించాలని కోరారు.

## దేవాలయానికి గ్రానైట్ విరాళం

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా స్వామి వారి గర్భాలయం, మండపానికి కావాల్సిన 2000 ఎస్ఎఫ్‌టి గ్రానైట్‌ని దాత వొల్లాల నరేన్‌కాంత్ దేవాలయానికి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు చెన్నమాధవుని పవనసుత రాజు, ఉపాధ్యక్షులు కాసు వేణుగోపాలరాజు, కార్య నిర్వహణ కమిటి అధ్యక్షులు గజ్జెల అశోక్, మొగిలిపాలెం అనిల్, కనకట్ల ఆకేష్, తదితరులు పాల్గొన్నారు.



# చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం ఫాతిమా షేక్

– ప్రధానోపాధ్యాయులు

విక్కుర్తి లక్ష్మీనారాయణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆధునిక భారత దేశ ప్రథమ ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రాచీన కాలంలో సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా ఉండేదని, కేవలం అగ్ర కులాల వాళ్ల మాత్రమే విద్యాభ్యాసం చేయడానికి అర్హులుగా పరిగణించబడేవారని, మిగతా వారెవరూ చదువుకు అర్హులు కారని, శూద్రులు, దళితులు, మహిళలు విద్య నేర్చుకోవడం నేరం, పాపంగా భావించే వారని, సనాతన మత సంప్రదాయంలో ఎవరైనా వేదం విన్న, ఉచ్ఛరించిన కఠిన శిక్షలు విధించే వారిని, అలాంటి అజ్ఞాన కాలంలో విద్యాభ్యాసం కోసం ఫాతిమా షేక్ కృషి చేశారని అన్నారు. విద్యను సర్వసామాన్యం చేయడానికి ఫాతిమా



అలుపెరగని ప్రయత్నం చేశారని, అగ్ర వర్ణ సమాజం నుంచి ఎన్ని అవమానాలు, బెదిరింపులు, కష్టాలు ఎదురైనా మొక్క వోని ధైర్యంతో సమాజ సంస్కరణ కోసం ఫాతిమా పాటు పడ్డారని, సావిత్రి బాయితో కలిసి జ్యోతి రావు పూలే దగ్గరే ఆమె చదువు నేర్చుకున్నారని, సోదరుడు ఉస్మాన్ షేక్ ప్రోత్సాహంతో ఉన్నత చదువులు అభ్యసించారని, సోదరుని సహాయంతో విద్యా వ్యాప్తికి ఫాతిమా ఎనలేని కృషి చేశారని, సుమారు 193 సంవత్సరాల క్రితం ఆనాటి అజ్ఞాన సమాజంలో నాటి ప్రతి బంధకాలన్నింటిని ఛేదించుకొని సమాజ సంస్కరణల కోసం నడుం బిగించడం, లక్ష్యాన్ని ముద్దాడటం సామాన్య విషయం కాదని, సావిత్రి బాయి పూలేతోపాటు ఫాతిమా షేక్‌ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో పూలే దంపతులకు ఆశ్రయం కల్పించి తమ హవేలీని పాఠశాల నిర్వహణ కోసం వితరణగా ఇచ్చి వారితో భుజం, భుజం కలిపి పని చేసిన ఫాతిమా షేక్ కృషిని గుర్తించి సావిత్రి బాయితో సమానంగా గౌరవిస్తూ పీడిత, తాడిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫాతిమా, సావిత్రి స్ఫూర్తితో బహుజనులంతా కలిసి హక్కుల కోసం సమష్టి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, అన్ని కులాల, మతాల వాళ్లను, మహిళలను విద్యావంతులను చేసిన గొప్ప సామాజిక అధ్యాపకురాలు ఫాతిమా షేక్ చరిత్రను అన్ని భారతీయ భాషలలో పాఠ్య పుస్తకాలలో చరిత్ర రూపొందించే విధంగా ప్రభుత్వాలు ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడూరులో విషాదం

– పొలంలో విద్యుత్ షాక్‌తో మహిళా రైతు మృతి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో మంగళవారం విషాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్లబోయిన మధుప్రియ అనే మహిళ తమ పొలంలో నాటు వేస్తున్నారు. ఈ క్రమంలో పొలంలో విద్యుత్ తీగలు తెగిపడగా, షాక్‌కు గురైంది. విద్యుత్ షాక్ తగలడంతో మధుప్రియ పొలంలోనే అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి చిన్న పిల్లలు ఉండటంతో కుటుంబంలో రోధనలు మిన్నంటాయి. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నూతన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి, నేరెళ్ల గ్రామాల నూతన గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ నాయకులు వైద్య శివ ప్రసాద్, పుర్మాని రామ్ లింగారెడ్డిల ఆధ్వర్యంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లను బిఆర్ఎస్ నేతలు అంకారపు రవీందర్, బొబ్బల మల్లేశంలు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవాలకు వస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు.

# పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

–జిల్లా పోస్టల్ అధికారి దయానంద్

చందుర్తి, ప్రభాతవార్త.


కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతన సంవత్సరంను పురస్కరించుకొని ప్రవేశ పెట్టిన పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల సబ్ డివిజన్ పోస్టల్ అధికారి పి.దయానంద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం నుంచి పెంచిన వడ్డీ రేట్లతో పోస్టాఫీస్ చిన్న మొత్తాల పొదుపు పథకాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని, రాజన్న సిరిసిల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని పది డిపార్ట్‌మెంట్ పోస్టాఫీసులతో పాటు 87 బ్రాంచి పోస్టాఫీసులలో స్పీడ్ పోస్ట్ బుకింగ్, ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్, పోస్టల్ రెవెన్యూ స్టాంప్ సేల్స్, పోస్టల్ ఇన్సూరెన్స్, చిన్న మొత్తాల పొదుపు పథకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం సిరిసిల్ల సబ్ పోస్టాఫీస్‌లో ఆధార్



సేవా కేంద్రం అందుబాటులో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీల స్కీం, రేషన్ కార్డుల కోసం అప్లై చేసేందుకు ఆధార్‌లో కావాల్సిన మార్పులు చేసుకోవచ్చని అన్నారు. ఇతర ఆధార్ సంబంధిత సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత కాలానుగుణంగా తపాలా శాఖ రూపాంతరం చెందుతూ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలు, సేవలను తమ దగ్గరలోని పోస్టాఫీస్ శాఖలలో పొందాలని కోరారు.

# ప్రభుత్వ విప్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌ను వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ శాలువాతో సన్మానించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరిన్ని పదవులు అధిరోహించాలని, వేముల వాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి యూత్ కాంగ్రెస్ నాయకులు దయ్యాల జాన్, బండపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపు ఇసాక్, మల్లారం రాజేందర్, మల్యాల కృష్ణ, రాహుల్ రవి తదితరులున్నారు.

# ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షింతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో అయోధ్య రామ మందిర శ్రీ రామ పూజిత అక్షింతలను శ్రీ రామాలయ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఇంటింటికి వితరణ చేశారు. జైశ్రీరామ్ అంటూ భక్తి పాటలతో గడప గడపకు తిరుగుతూ అయోధ్య శ్రీ రామ అక్షింతలను గ్రామస్తులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు ప్రజలు తమ ఇండ్లలో ఐదు దీపాలను వెలిగించి, భక్తిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడిగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, గజబింకర్ సంతోష్, నులుగొండ



శ్రీనివాస్, కాశీ చరణ్, నేరెళ్ల అనిల్ గౌడ్, చిలివేరి ప్రశాంత్, జూకంటి అఖిల్, ఇటికాల మహేందర్, అనల్దాస్ వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, అంకారపు మహేష్, సామల రమేష్, మోర లక్ష్మిరాజం, మచ్చ శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, మోర రాజు, నేరెళ్ల నరసింగంలతోపాటు శ్రీరామాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాణా దివాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

– ఎస్ఐ అశోక్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగే రాణా దివాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందుబాటులో ఉంటారని అన్నారు. చందుర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ తమ సమస్యలను అర్జిల రూపంలో



స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను, గ్రామాల్లో ఉన్న సమస్యలను చట్టపరంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. చందుర్తి మండల పరిధిలో గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# బస్సు ఢీకొన్న సంఘటనలో వృద్ధుడికి గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన నక్క యూసఫ్ (70) అనే వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.



అంబేద్కర్ బస్టాండ్ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తున్న యూసుఫ్‌ను వేములవాడ నుంచి కోరుట్లకు వెళ్తున్న టిఎస్ 21 టి 5257 అనే ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయ పడ్డ యూసుఫ్‌ను చందుర్తి ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స చేయించి, వేములవాడ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ అశోక్ సందర్శించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.** భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి మంగళవారం కలిశారు. ముందుగా మొక్క అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సూచనల మేరకు ఎగువ మానేరు



పరివాహ ప్రాంత రైతులకు నీటిని విడుదల చేయాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి కలిసి కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొక్కరికి తీవ్ర గాయాలు





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెంది, మరొక్కరికి తీవ్ర గాయాలయిన సంఘటన మంగళవారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కాసారపు కాశయ్య (55) అక్కడికక్కడే మృతి చెందగా, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి నాగరాజుకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణపాయ స్థితిలో ఆస్పత్రికి తరలించారు. కాశయ్య మరియు నాగరాజు ద్విచక్రవాహనంపై మండల పరిధిలోని గోరంటాల బందువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా సిరిసిల్ల వైపు నుండి వస్తున్న ఎరిటిగా వాహనం మండల పరిధిలోని మల్లుపల్లి సమీపంలో ఢీ కోట్టడంతో కాశయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలయిన నాగరాజును ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి ఎస్సై మహేష్ తరలివెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి

**-ప్రజావాణిలో వినవవించుకున్న ఎల్లాపూర్ జేఏసీ**

హసన్ పర్తి, ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములు ఏదేచ్ఛగా కబ్జాకు గురికా బడుతు న్నాయని గ్రామ జేఏసీ నాయకులు అనేక సంద ర్భాల్లో సంబంధిత అధికారులకు విన్నవించు కున్న ఫ్రుటికీ ఫలితం లేకుండా పోయింది. గ్రామంలో పూర్వకాలంలో దానం చేసిన భూమిని సైతం కొంతమంది గ్రామ అవసరాలకు లేకుండా మింగేస్తు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ప్రజా అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వ భూములను రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో జేఏసీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాలను సమర్పించారు. వీరు సమర్పించిన వినతిపత్రంలో గ్రామంలో నిర్మించబడుతున్న నూతన ప్రాథమిక హెల్ప్ సెంటర్ నాణ్యత లోపాలను ఎత్తి చూపుతో నదరు నదరు కాంట్రాక్టర్‌ను మందలించి నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచిం చారు. అదేవిధంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని గ్రామానికి అప్పగించాలని సూచించారు. గ్రామానికి చెందిన ఓ దయామయుడు దానం చేసిన భూమిని గత ప్రభుత్వం లోని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జా చేయుటకు ప్రయత్నించి, ఆ ప్రయ త్నాన్ని ఇప్పటికే కొనసా గిస్తున్నారని, వాటికి అడ్డుకట్టలు వేసి ఆ భూమిని గ్రామస్తులకు అప్ప గించాలని విన్న వించు కున్నారు. గ్రామంలో ముదిరాజులు లేనప్పటికీ రెండు చెరువులు ఇతర గ్రామాల్లోని ముదిరాజుల ఆధీనంలో ఉన్నాయి. వాటిని ఎల్లాపూర్ గ్రామంలోని నిరుద్యోగ యువకులకు కేటాయించి చేపల పెంపకమును నిర్వహించు కోనుటకు సహక రించాలని కోరారు. హైదరాబాద్ ప్రజా వాణిలో వినతిపత్రం ఇచ్చిన వారిలో జేఏసీ కన్వీనర్ దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెలిసోజు బుచ్చి రాములు, ఉపాధ్యక్షుడు రాజ మౌళి, సహాయ కార్యదర్శి షేక్ బాబు, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, ఇతర సభ్యులు ఉన్నారు.



# మేడారం సమ్మక్క సారక్క జాతరపై మంత్రుల సమీక్షా సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: మేడారం సమ్మక్క సారక్క జాతరపై హైదరాబాద్‌లో గల ఎంసిఆర్‌హెచ్ఆర్‌డిలో మంత్రుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాలయ శాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, పోలీస్ రెవిన్యూ అటవీ గిరిజన శాఖ ఉన్నత అధికారులు హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు, పోలీస్, అటవీ, రోడ్లు భవనాలు, రవాణా, సమాచార శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సమ్మక్క సారాలమ్మ జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్లను విడుదల చేసిందని అన్నారు. దేశంలో అత్యధిక భక్తులు సందర్శించే ఈ జాతర గిరిజన, ఆదివాసి సంప్రదాయ నృత్యాలతో పాటు ఇతర రాష్ట్రాల కళాకారుల బృందాలతో ప్రత్యేకమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరలో మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ దఫా జాతర ప్రాంతాన్ని 10 జోన్లుగా వర్గీకరించాలన్నారు. భక్తులు..వన దేవతలను ప్రశాంతంగా దర్శించుకుని తిరిగి అంతే ప్రశాంతంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు స్నానాల ఘట్టాల వద్ద ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, జంపన్న వాగులో నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకునేందుకు ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పనులను కూడా అధికారులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. పెండింగ్ పనులపై దృష్టి సారించాలన్నారు. గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. తాగునీరు ఇతర వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. సామాన్య భక్తుల క్యూలైన్లు, భారీకేడ్లు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



# రక్తదానం మహాదానం

ప్రభాతవార్త-సుబేదారి: జీవితాలను రక్షించడంలో, ఆరోగ్య సంరక్షణలో రక్తదానం మహా యోగ్యమని హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ధరేంద్ర అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి వారు కళాశాల విద్యార్థుల నుండి రక్తదానం స్వీకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, శస్త్ర చికిత్సలలో రక్తాన్ని సకాలంలో పొందడం వల్ల రోగిని కాపడవచ్చని, క్యాన్సర్, రక్తహీనత, రక్త రుగ్మతలు వంటి అనారోగ్యలతో బాధపడుతున్న వ్యక్తులకు, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా రక్త మార్పిడులు అవస రమని అన్నారు. రక్తం కృత్రి మంగా తయారు చేయలేని విలువైన వనరని, ఇత రులకు సహాయం చేయ డానికి నిస్వార్థంగా తమ విద్యార్థులు 27 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిర కార్యనిర్వాహకులు డాక్టర్ కిషన్ రావు, డాక్టర్ మసూద్, రక్తదాన ప్రేరకుడు జి శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ మాధవి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ అరుణ్ ప్రభాత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మహబూబాబాద్,జనవరి9,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని గాయత్రిగుట్ట ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో నాణ్యతా ప్రమా ణాలు పాటించా లన్నారు. అందరు కలిసికట్టుగా కృషిచేస్తేనే ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి అవు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మో హన్‌రెడ్డి, డిఎస్పి సత్యనారాయణ, 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, కోఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అనుమాల వెంకటేశ్వర్లు, చిదిరాల శరత్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలసిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,జనవరి9,ప్రభాతవార్త



ఇటీవల మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్ర శేఖర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు.

# మంత్రి కొండ సురేఖను కలసిన బలరాంనాయక్

మహబూబాబాద్,జనవరి9,ప్రభాతవార్త

రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొండ సురేఖను మంగళవారం హైద్రా బాద్‌లోని సచివాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. అనంతరం శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూ బాబాద్ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున వారి హక్కులను కాపాడా లన్నారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్క రించాలని కోరారు. మహబూబాబాద్ నియోజ కవర్గంలో పలు సమ స్యలపై మంత్రితో చర్చించి మహబూ బాబాద్‌ను అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు.

# పాఠకుల హృదయాలలో నిలిచిన పత్రిక 'వార్త'

**-చిట్యాల తహశీల్దార్ సుమన్**

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త

నిజా లను నిర్భయంగా ప్రచు రిస్తూ, పాఠకుల హృద యాలలో నిలిచిన జాతీయ పత్రిక 'వార్త' అని తహశీల్దార్ సుమన్ అన్నారు. 'వార్త' జాతీయ పత్రిక రూపొం దించిన 2024ఏడాది క్యాలెం డర్‌ను ఆయన మంగళ వారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ..తెలుగు జాతీయ దినపత్రిక వార్త నిజాలను నిర్భయంగా రాస్తూ గత 25ఏండ్లుగా ప్రజలు, పాఠకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకుందనీ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల అనునిత్యం అండగా ఉంటూ అనేక పరిష్కార మార్గాలు చూపిందని కొనియాడారు. తాసీల్దార్ వెంట నాయబ్ తాసీల్దార్ శివతేజ, కంప్యూటర్ ఆపరేటర్ శశి, తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలన ధరఖాస్తులు 49శాతం డాటాఎంట్రీ పూర్తి

## జిల్లాలో 1,12,635 దరఖాస్తులు డాటా ఎంట్రీ

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలు అందించటానికి గాను ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ తోపటు 13 మండలాల్లో ప్రజల నుండి వచి ్చన ధరఖాస్తుల్లో మంగళవారం నాటికి 1,12,635 ధరఖాస్తులను డాటా ఎంట్రి పూర్తి చేశారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో మంథని మున్సిపాలిటిలో 4,604 ధరఖాస్తులు రాగా 2,920 దరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 1,684 దరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. అదేవిధంగా సుల్తానాబాద్ మున్సిపాలిటిలో 6,097 దరఖాస్తులు రాగా 2717 దరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 3,380 దరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. పెద్దపల్లి మున్సిపాలిటిలో 12,588 దరఖాస్తులు రాగా 5,212 దరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 7,376 దరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. అదేవిధంగా రామగుండం కారొ ్పరేషన్ పరిధిలో 46,857 దరఖాస్తులు రాగా వీటిలో 11,862 దరఖాస్తులను డాటా ఎం ట్రి చేశారు. ఇంకా 34,995 దరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. అదేవిధంగా రామగిరి మండలంలో 11,089 దరఖాస్తులు రాగా 9,890 దరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 1,199 దరఖాస్తులను ఎంట్రి చేయాలి.సుల్తానాబాద్ మండలంలో 15,472 దరఖాస్తులు రాగా వీటిలో 11,281 దరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 4,191 దరఖాస్తులను ఎంట్రి చేయాల్సి ఉంది. ధర్మారం మండలంలో 17,895 ధరఖాస్తులు రాగా 12,466 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 5,429 దరఖాస్తులను ఎంట్రి చేయాలి. మంథని మండలంలో 13,330 దరఖాస్తులు రాగా వీటిలో 7,813 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు ఇంకా 5,557 ధరఖాస్తులు ఎంట్రి చేయాల్సి ఉంది. అంతర్గాం మండలంలో 8,077 ధరఖాస్తులు రాగా4,446ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా3,631 దరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. ఎలిగేడ్ మండలంలో 7,404 ధరఖాస్తులు రాగా వీటిలో 3,725 ధరఖాస్తులు డాటా ఎంట్రి చేయటా 3,679 ధరఖాస్తులను డాటా ఎంట్రి చయాల్సి ఉంది. జూలపల్లి మండలంలో 10,175 ధరఖాస్తులు రాగా 5,068 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 5,107 ధరఖాస్తులు ఎంట్రిచేయాల్సి ఉంది. కమాన్‌పూర్ మండలంలో 7,939 ధరఖాస్తులు రాగా 3,694 దరఖాస్తులను ఎంట్రి చేశారు. ఇంకా 4,245 ధరఖాస్తులను ఎంట్రి చేయాల్సి ఉంది. పెద్దపల్లి మండలంలో 20,320 ధరఖాస్తులు రాగా 9,432 ధరఖాసు ్తలను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 10,888 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. పాలకుర్తి మండలంలో 11,801 ధరఖాస్తులు రాగా 5,446 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 6,355 ధరఖాస్తులను డాటా ఎం ట్రి చేయాల్సి ఉంది. ముత్తారం మండలంలో 9,302 ధరఖాసు ్తలు రాగా వీటిలో 4,279 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 5,023 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. ఓదెల మండలలో 14,735 మంది ధరఖాస్తులు చేసుకోగా 6.620 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 8,115 ధరఖాస్తులు ఎంట్రి చేయాల్సి ఉంది. కాల్వశ్రీరాంపూర్ మండలంలో 13,616 ధరఖాస్తులు రాగా వీటిలో 5,764 ధరఖాస్తులను డాటా ఎంట్రి చేశారు. ఇంకా 7,852 ధరఖాస్తులు అధికారులు డాటా ఎంట్రి చేయాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాటికి 48.69 శాతం డాటా ఎ ంట్రి పూర్తి అయింది.

మంథని వార్త

# కాకర్లపల్లి గ్రామానికి చేరిన అయోధ్య అక్షింతలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి అయోధ్య రాముని అక్షి ంతలు మంగళవారం చేరుకునా ్నయి. మంథని పట్టణంలోని శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయం నుండి గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్దలతో మ ంగళవాయిద్యాలతో గ్రామానికి తీసుకవచ్చారు. ఈ అక్షింతలను గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఉంచారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి రామ మందిరం అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కొత్తకొండ భగవంతరావు దంపతులు ముందుండి కార్యక్రమాని ్న నిర్వహించగా సర్పంచ్ కన్నెబోయిన పద్మ కొమురయ్య, ఉపసర్పంచ్ ఈసంపల్లి మహేందర్, గ్రామస్థులు ఆకుల మరళి, సుంకు సదానందం, ఆకుల మల్లయ్య, గంప శ్రీనివాస్‌తో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తా

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

సాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలం,తిమ్మాపూర్ గ్రామంలోని బోలి చెరువు బందంకి సంబంధించి 2 ఎల్ కాలువను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గోదావరి తలాపున ఉన్నప్పటికీ గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో సాగునీటి సమస్య ఉండేదని,బోలి చెరువు నుండి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందే అవకాశం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యంతో అట్టి కాలువలలో పిచ్చి మొక్కలు పెరిగి చెత్తా చెదారంతో నిండిపోయాయని అన్నారు.ధర్మపురి నియోజకవర్గ రైతులకు సంబంధించి సాగునీటి విషయంలో పంటలు ఎండిపోకుండా డి53,డి64,డి83,నంది మేడారంలోని ఆయకట్టు చివర ఉన్న పొలాల వరకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని పేర్కొన్నారు.ఇట్టి విషయమై ముఖ్యమంత్రి స్పందించారని,సాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని



నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేముల రాజేష్,సింహరాజు ప్రసాద్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలకు ఎన్రోల్మెంట్ డ్రైవ్

## జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్తెమ్మ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇజ్రాయిల్‌లో విదేశీ ఉద్యోగ నియామకాలకు ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను నిర్వహించినట్లు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) మేనేజర్ పి.అనిల్‌కుమార్ ,జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్తెమ్మ తెలిపారు.అన్ స్కిల్డ్,స్కిల్డ్,సెమీ స్కిల్డ్ కార్మికులకు ఇజ్రాయిల్ దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పనలు టామ్‌కాం,తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్డ్ నియామకాల ఏజెన్సీ నియామకాలకు సులభతరం చేయడానికి ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు.ఇజ్రాయిల్‌లో నిర్మాణ కార్మికులు షట్టరింగ్,కార్పెంటర్,సిరామిక్ టైలింగ్,ప్లాస్టరింగ్,ఐరన్ బెండింగ్‌లుగా పనిచేయడానికి 21-45 మధ్య వయస్సు గల వారిని,మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న 800 మందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ నుండి ఒక వెయ్యి మందిని విదేశీ ఉద్యోగాలకు పంపించేందుకు స్క్రీనింగ్ చేయడం జరిగిందని,నాలుగు వారాల తర్వాత ఎంపిక చేయబడిన వారిని పంపించడం జరుగుతుందని,నెలకు 1.20 లక్షల నుండి 1.38 లక్షల వరకు వేతనం చెల్లిస్తారని వారు తెలిపారు.దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



రైతులు వ్యవసాయ సాగు కోసం తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి సూచించారు.ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు బావి,పైప్‌లైన్ తవ్వకం కోసం రూ.4 లక్షల విలువగల చెక్కును అందించారు.ఈ సందర్బంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సకాలం చెల్లిస్తే తక్కువ వడ్డీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు,సహకార సంఘం సీఈవో అయ్యేరి రాజేష్ తదితరులున్నారు.

# బీజేపీ కార్యకర్త ఇంటికి వెళ్లిన మధ్యప్రదేశ్ మాజీ సీఎం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు మంగళవారం కరీంనగర్ జిల్లాకు వచ్చిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మానకొండూరు నియోజకవర్గంలోని కొండ పలక ఎంపీటీసీ, బీజేపీ కార్యకర్త గుర్రాల వెంకటరెడ్డి నివాసానికి వెళ్లారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌తో కలిసి వెంకట రెడ్డి కుటుంబ సభ్యులును ఆయన పలకరించారు. కుటుంబ సభ్యుల పరిస్థితిపై ఆరా తీశారు. శివరాజ్ సింగ్ చౌహాన్ రాకను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి బీజేపీ జిందాబాద్, నరేంద్రమోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలిచ్చారు.

# అవినీతిని బయటకు తీయటానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం

**- కాళేశ్వరం ప్రాజెక్టు రికార్డులను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు**

**- ఒకే రోజు మూడు ప్రాంతాల్లో రికార్డుల తనిఖీలు**

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటంతోపాటు అన్నారం బ్యారేజీకి బుంగలు ఏర్పడటంతో ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్సు అధికారులతో మంగళవారం ఒకే రోజు మూడు ప్రాంతాల్లోని ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్సు ఎసీ ్ర రమణారెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను తనిఖీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన ఇక్కడ విజిలెను ్స అదికారులు మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్ల పంప్‌హౌజ్‌కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఎండిలోని ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్సు ఎస్పీ రమణారెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వీటితో పాటు పెద్దపల్లి జిల్లా రామగుండం, ఎన్టీపీసీలోని ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్సు అదికారులు సోదాలు నిర్వహించి కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర మం త్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు సందర్శించి ఇరిగేషన్



రాష్ట్రఉన ్నతాదికారులతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించిన అనతంరం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన విచారణ జరిపిస్తామని ప్రకటించిన అనంతరం నేడు విజిలెన్సు అధికారులు ఏకకాలంలో మూడు ప్రాంతాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రికారు ్డలను పరిశీలించటంతో అవినీతికి పాల ్పడ్డ అధికారుల్లో ఆందోళనలు మొదలైనవి. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వం సిద్దమవుతున్న తరుణంలో విజిలెన్సు అధికారులు మూడు ప్రాంతాల్లోని ఇరిగేషన్ కార్యాలయాల్లో ప్రాజెక్టు రికార్డులను పరిశీలించటం సంచలనంగా మారింది.

# సదరం సర్టిఫికెట్ల జారీలో అలస్యం లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** సదరం సర్టిఫికెట్ల జారీలో అలస్యం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన సదరం శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో శారీరక, మానసిక, కంటి సమస్యలతోపాటు ఇతర లోపాలతో బాధపడే దివ్యాంగులకు వారి లోపాన్ని నిర్ధారిస్తూ జారీ చేసే సర్టిఫికెట్‌ల జారీలో ఎటువంటి అలస్యం జరగకుండా చూడాలని అన్నారు. ఇప్పటి వరకు సదరం క్యాంపుకు హజరై సర్టిఫికెట్లు అందని వారికి, రన్యూవర్ సర్టిఫికెట్ల జారీ మొదలైన వాటిని వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై జరిగే సదరం క్యాంపును 150 మంది దివ్యాంగుల కొరకు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా క్యాంపుకు హాజరైన వారికి ఇబ్బందులు కలుగకుండా కనీస మౌళిక వసతులను కల్పించాలని సూచించారు. అనంతరం క్యాంపును, రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.వీరారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యదర్శి కరువు

**- ధర్మారం పంచాయతీకి ముందుకు రాని కార్యదర్శులు**

**- రెండు నెలల్లో ఐదు సార్లు ఇంచార్జీ హాజరు**

**- రాజకీయ ఒత్తిడితో దూరమవుతున్న కార్యదర్శులు**

**- కుంటుపడుతున్న గ్రామాభివృద్ధి**

**- అవస్థలు పడుతున్న స్థానికులు - ఎంపీడీవోకు సర్పంచ్ ఫిర్యాదు**





గ్రామ పంచాయతీ కార్యాలయం - ధర్మారం

**కోనరావుపేట, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన పంచాయతీ కార్యదర్శులే ఆ ఊరికి కరువయ్యారు. ఆ ఊరికి పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహించాలంటే ముందుకు రావడం లేదు. ఎందుకంటే రాజకీయ ఒత్తిడి కారణంగానే రావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికి, శ్వాశత కార్యదర్శిగా కేటాయించకపోవడం, ఒక వేళ ఎవరైనా వచ్చినప్పటికి రాజకీయ ఒత్తిడితో అక్కడి నుంచి మరో గ్రామానికి బదిలి పై వెళ్లడం ఇక్కడ అనవాయితీగా మారింది. దీంతో గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. అంతేకాకుండా ప్రజా సమస్యలు పరిష్కార మార్గం లేకుండా పోయింది. ఉన్న కాస్త కార్యదర్శి రెండు నెలల్లో కేవలం ఐదు సార్లు మాత్రమే గ్రామ పంచాయతీకి రావడం జరిగింది. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ పంచాయతీకి కార్యదర్శి లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పుడున్న పాలకవర్గం పదవి కాలం చేపట్టినప్పటి నుంచి ఐదుగురు కార్యదర్శులు విధులు నిర్వహించారు. అందులో మొదటి కార్యదర్శిగా మనోహర్ విధులు నిర్వహించి, రిటైర్‌మెంట్ కావడంతో శ్రీకాంత్ అనే కార్యదర్శి విధులు నిర్వహించారు. దీంతో అక్కడ నెలకొన్న రాజకీయ పరిణామాలతో బదిలీ వేటు వేశారు. తర్వాత సాయి కొద్ది రోజులు విధులు నిర్వహించినప్పటికి, తన పై కూడా రాజకీయ ఒత్తిడితో బదిలీ వేటు పడింది. నవీన్ కూడా కొద్ది రోజులు విధులు నిర్వహించినప్పటికి, ఎప్పటి మాదిరిగానే మరో గ్రామానికి బదిలీ చేశారు. అనంతరం అభిలాష్ విధులు నిర్వహించిన్నప్పటికి, అదనంగా సుద్దాల,నిజామాబాద్ గ్రామాలు బాధ్యతలు అప్పగించారు. మూడు గ్రామాలు మేజర్ గ్రామ పంచాయతీలు కావడంతో పూర్తి స్థాయిలో సేవలందించలేకపోవడంతో అభిలాష్‌ను ధర్మారం నుంచి బాధ్యతలు తప్పించారు. కొద్ది రోజులుగా శ్వాశతగా విధులు నిర్వహించేందుకు ఎవరూ కూడా ముందుకు రావకపోవడంతో మర్తన్‌పేట గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి దయాకర్‌ను అదనపు బాధ్యతులు అప్పగించారు. కాగా రెండు నెలల్లో ఐదు సార్లు మాత్రమే గ్రామ పంచాయతీకి వచ్చాడు. ప్రజా పాలన సమయంలో వచ్చిన కార్యదర్శి మళ్లీ రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదనీ, పూర్తి స్థాయిలో విధులు నిర్వహించే కార్యదర్శిని తమ గ్రామానికి కేటాయించాలని సర్పంచ్ గున్నాల అరుణ ఎంపీడీవో రామకృష్ణకు ఇటీవల ఫిర్యాదు చేశారు. కాగా ఈ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడే ఎంపీపీగా ఉన్నాడు. గతంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ భర్త లక్ష్మణ్‌లకు మధ్య నెలకొన్న రాజకీయ పరిణామాలతోనే పంచాయతీ కార్యదర్శులు ఇక్కడ విధులు నిర్వహించేందుకు ముందుకు రావడం లేదనే ఆరోపణలు స్థానికులు చేశారు. ప్రస్తుతం వారి మధ్య సయోధ్య కుదరినప్పటికి, గతంలో ఉన్న అనవాయితీగానే కార్యదర్శులు ముందుకు రావడంలోనే ఆపవాదు ఉంది. దీంతో గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. ఈ మధ్య కాలంలో వాటర్ ప్లాంట్ సైతం పని చేయక, తాగడానికి నీళ్లకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శిని కేటాయించాలనీ జిల్లా ఉన్నతాధికారులను సర్పంచ్ గున్నాల అరుణతో పాటు స్థానికులు కోరుతున్నారు.

# గడువులోగా సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

**- రైస్ మిల్లుల తనిఖీ - అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**





**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిర్దిష్ట గడువులోగా సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించేలా మిల్లులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం కొలనూర్,మర్తన్‌పేట,నిజామాబాద్ గ్రామాల్లోని రైస్ మిల్లులను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సీఐకి రైస్ మిల్లరులు సరఫరా చేయాల్సిన బియ్యం ఈ నెల 31 గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ రోజు నుంచి రోజువారీగా లక్ష్యం కేటాయించుకుని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వేగంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు ఎఫ్‌సీఐకి బియ్యం నిల్వలు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికి ఎఫ్‌సీఐకి సీఎంఆర్ కోటాను చేరవేయాల్సి ఉండగా, మిల్లింగ్ ప్రక్రియ పెండింగ్‌లో ఉందనీ, దానిని పునరావృతం కాకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిల్లులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో

అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం

పెద్దపల్లి జిల్లా : ధర్మారం

సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364